## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ


بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ    نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ    وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَکُمُ اللّٰہُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 5

సంచిక 3

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**16 జనవరి 2020, 20 జమాదిఉల్ అవ్వల్ 1441, హి.ఖ, 16 సులహ్ 1399, హి.శ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَمَا کَانَ لِنَبِیٍّ اَنْ یَّغُلَّ ۭ وَمَنْ یَّغْلُلْ یَاْتِ بِمَا غَلَّ یَوْمَ الْقِیٰمَۃِ ۚ ثُمَّ تُوَفّٰی کُلُّ نَفْسٍ مَّا کَسَبَتْ وَھُمْ لَا یُظْلَمُوْنَ۝

మీకు అల్లాహ్ సహాయము ఉన్నచో మిమ్ములను ఎవడు జయించలేడు. అతడు మిమ్ములను వీడినచో అతని కెదురుగా మీకు సహాయము చేయు వాడెవడు?. విశ్వాసులు అల్లాహ్‌నే విశ్వసించ వలెయును.

(ఆలే ఇమ్రాన్: 161)

పవిత్ర ఖుర్ఆన్‌లోని ఇతర స్థానాలను క్షుణ్ణముగా పరిశీలించినచో మనకు తెలియునదేమనగా అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిరక్ష్యరాసుడని పేర్కొనెను.

ఆ నిరక్ష్యరాసుడు కేవలం గ్రంథ పరిజ్ఞానమును, వివేకంనే నేర్పించకుండా మనస్సును సంస్కరించు మార్గాల పట్ల అవగాహనను కల్గించారు. చివరికి అయ్యదహుం బి రూహిన్ మిన్‌హు (ముజాదిలా: 23) స్థాయి వరకు చేర్చినాడు.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అరుదైన స్థానము:

మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచ మానవులందరి సంస్కరణ కోసం అవతరించారు కావున ఆ ప్రత్యేకత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంలో పూర్తిస్థాయిలో మనకు కనిపిస్తుంటుంది. ఈ అరుదైన స్థానమును గూర్చియే పవిత్ర ఖుర్ఆన్ అనేక చోట్ల హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల సాక్ష్యమునిచ్చింది. పైగా అల్లాహ్ తాలా విశిష్టతలకు పూర్తి ప్రతీకగా ఆం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం విశిష్టతలను గూర్చి ప్రస్తావించింది. مَا اَرْسَلْنٰکَ اِلَّا رَحْمَۃً لِّلْعٰلَمِیْنَ (అన్బియా : 108) మరల అదే విధముగా قُلْ یٰۤاَیُّھَا النَّاسُ اِنِّیْ رَسُوْلُ اللّٰہِ اِلَیْکُمْ جَمِیْعًا (ఆరాఫ్: 159) పవిత్ర ఖుర్ఆన్‌లోని ఇతర స్థానాలను క్షుణ్ణముగా పరిశీలించినచో మనకు తెలియునదేమనగా అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిరక్ష్యరాసుడని పేర్కొనెను. అందుకు గల కారణం అల్లాహ్ తాలా తప్ప మరేవరు కూడ హుజూర్ (స)కు ఉపధ్యాయులుగా లేరు. అయినా కూడ హుజూర్ (స) నిరక్షరాసులే అనబడుదురు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ధర్మములో اُمِّیُّوْن అనే సగటు మధ్య తరగతి వ్యక్తులే గాకుండా ఉన్నత స్థాయికి చెందిన తత్వవేత్తలు, విజ్ఞానవంతులు కూడ గలరు. కావున ఈ విషయం పవిత్ర ఖుర్ఆన్‌లోని قُلْ یٰۤاَیُّھَا النَّاسُ اِنِّیْ رَسُوْلُ اللّٰہِ اِلَیْکُمْ جَمِیْعًا సూక్తి ద్వారా ఎంతో స్పష్టముగా మనకు తెలుస్తుంది. جَمِیْعًا అనే పదానికి రెండు అర్థాలు గలవు. మొదటి అర్థం: మానవులందరు లేదా ప్రాణులందరు, రెండవ అర్థం వివిధ స్థాయిలకు చెందిన వారు. అనగా మధ్య తరగతి, క్రింది స్థాయి, ఉన్నత స్థాయికి చెందిన మేధావులు, తత్వజ్ఞానులు, వివిధ రంగాలలో విస్తృత స్థాయి పరిజ్ఞానమును కల్గియున్నవారని అర్థం. అనగా వివేకవంతులందరు, వివిధ స్వభావములు గలవారందరు నాతో అనుబంధమును ఏర్పర్చుకోవచ్చును.

పవిత్ర ఖుర్ఆన్‌ను చూసినచో చాలా ఆశ్చర్యము వేయును. ఆ నిరక్ష్యరాసుడు కేవలం గ్రంథ పరిజ్ఞానమును, వివేకంనే నేర్పించకుండా మనస్సును సంస్కరించు మార్గాల పట్ల అవగాహనను కల్గించారు. చివరికి అయ్యదహుం బి రూహిన్ మిన్‌హు (ముజాదిలా: 23) స్థాయి వరకు చేర్చినాడు. చూడండి, క్షుణ్ణముగా పరివీలించండి, పవిత్ర ఖుర్ఆన్ అన్ని రంగాలకు చెందిన విద్యార్థులకు వారి వారి లక్ష్యసాధన వరకు చేర్చుతుంది. ప్రతీ సత్యవంతుడి, సన్మార్గాన్వేషకుడికి దాహంను తీర్చుతుంది. కావున ఇంతటి వివేకవంతమైన, విజ్ఞానవంతమైన నది, సత్యవంతమైన, ప్రకాశవంతమైన చెలిమ ఎవరిపై అవతరించినది? అని ఒక్కసారి ఆలోచించండి. ఒకవైపు నిరక్ష్యరాసుడని మరొవైపు ప్రపంచములోని సాటిలేని వారిగా గుర్తింపు పొంది మహత్యములను వాస్తవాలను వెలువర్చిన ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపైనే అవతరించింది. ఫలితముగా అల్లాహ్ తాలా మానవులతో ఏ స్థాయి వరకు అనుబంధాన్ని ఏర్పర్చుకోగలడో ప్రజలు తెలుసుకోవడం కోసమే అల్లాహ్ తాలా ఈ ప్రత్యేకానుగ్రహాము కురిపించాడు. అల్లాహ్ తాలాతో చాలా సన్నితస్థాయి వరకు సంబంధాలను నెలకొల్పవచ్చుననే విషయాన్ని తెలియ జేయుటకే నేను ప్రస్తావిస్తున్నాను. ఆప్యాయులతో దైవానికి ఎంతటి దగ్గరి సంబంధము ఏర్పడుననగా మానవులను పూజించే వ్యక్తులు వారిని దేవుడిగా భావిస్తుంటారు. ఇది సత్యం. مردان خدا، خدا نباشند لیکن ز خدا جدا نباشند

అల్లాహ్ తాలా వారితో ఎలా వ్యవహరించుననగా వారు దుఆలు చేయకున్నను వారికి సహకరించును. నేను ప్రారంభించిన సంభాషణ సారాంశమే మనగా మానవుని ఉన్నత స్థాయి ఉదారత గుణం గల మనస్థత్వం. ఈ స్థితిలోనే ఇతర అన్ని స్థితుల కన్న ఎక్కువ మాధుర్యాన్ని పొందుతూ ఒక సాధారణ అనుబంధ దైవ స్థాయి నుండి ఒక ప్రత్యేక అనుబంధ దైవ స్థాయి వరకు చేరుతుంటారు. ఇవి క్రిందిస్థాయి, మధ్యస్థాయి అనుబంధాలు గాకుండా ఆకాశ, దైవత్వ అనుబంధాలుగా నెలకొంటాయి. అర్థమేమనగా సాఫల్యత, స్థిరత్వము అనబడే ఈ మనశ్శాంతి ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ్‌లో పేర్కొనబడింది. అంతేగాకా ఈ మార్గమును పొందుటకు దుఆను నేర్పించడం జరిగింది. ఈ స్థిరత్వ మార్గము మున్అమ అలైహివలకు చెందిన మార్గము. ఈ మార్గము అల్లాహ్ తాలా అనుగ్రహాలను, కరుణను పొందు మార్గము. మున్అమ్ అలైహింల మార్గమును గూర్చి ప్రత్యేకముగా పేర్కొనడానికి గల కారణం స్థిరత్వపు మార్గములు అనేకములుగా గలవని తెలియజేయడం. కాని ఆ స్థిరత్వం సాఫల్యం మరియు సఫలీకృత మార్గాలకు మారుపేరు. ఇవి ప్రవక్తల మార్గములు. ఇందులో మరొక సూచన గలదు. ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ్‌లో మానవుని నాలుక, మనస్సు, కర్మలకు అనుగుణముగా దుఆ వెలువడుతుంది. మానవుడు పవిత్రుడు కావాలని దుఆ చేయునప్పుడు అతనికి మొహమాటం కలుగును. కాని ఈ దుఆ ఒక్కటే అన్ని రకాల కష్టాలను దూరం చేస్తుంది. అనగా ఇయ్యాక నఅబుదూ వ ఇయ్యాక నస్తయీన్ (ఫాతిహా:5) నిన్నే ఆరాధిస్తాము, నీ సహాయాన్నే కోరుకుంటాము.

దుఆ చేయుటకు ముందు శక్తులను వెచ్చించుట తప్పనిసరి:

ఇయ్యాకనస్తాయీన్ కంటే ముందు ఇయ్యాక నఅబుదూకు ఎందుకు ప్రాధాన్యతన్విడం జరిగిందనగా మానవుడు దుఆ చేయునప్పుడు తన శక్తులన్నింటిని కూడగట్టుకొని దేవుని ఆస్థానంలోకి వచ్చును. శక్తులకు, సృష్టి ధర్మమపు సిద్ధాంతాలకు అనుగుణముగా నడుచుకోకపోవడం అగౌరవం, అవమానం. ఉదా॥ రైతు విత్తనాలు జల్లకముందే ఓ అల్లాహ్! ఈ పంటను సశ్యశామలంగా నిండుగా, పువ్వులతో, ఫలాలతో నిండుగా ఉండాలని కోరుకోవడం హాస్యస్పదమవును. దీనినే దేవుని పరీక్ష, పరిశీలన అని అంటారు. ఇలా చేయకూడదని తెలుపడం జరిగింది. కావున దేవున్ని పరీక్షించకూడదు. అందుకే మసీహ్ అలైహిస్సలాం భోజనంను యాచించు ఘట్టములో ఈ విషయాన్ని ఎంతో స్పష్టముగా తెలియపర్చడం జరిగింది. ఒక్కసారి చూడండి.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట103-104, ప్రచురణ 2018, ఖాదియాన్)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హ్రజత్ యజీద్ బిన్ సాబిత్ (రజి) ఒక బద్రి అనుచరులు. వీరు అన్సార్‌కు చెందిన ఖజ్‌రుజ్ తెగలోని బనూ మాలిక్ బిన్ నజ్జార్ వంశానికి చెందినవారు. హ్రజత్ యజీద్ (రజి) తండ్రి పేరు సాబిత్ బిన్ జహాక్ మరియు తల్లి పేరు నవార్ బిన్త్ మాలిక్. హ్రజత్ యజీద్ (రజి) హ్రజత్ జైద్ బిన్ సాబిత్ (రజి) గారి పెద్ద సోదరులు.

హ్రజత్ యజీద్ బిన్ సాబిత్ ఇలా ఉల్లేఖించిరి. వారు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద కూర్చొని ఉండగా ఒక జనాజ వెళ్ళుచుండెను. దానిని చూసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడిరి. హుజూర్ (స)ను చూసి అనుచరులు కూడ నిలబడిరి. అలా అందరు జనాజ వెళ్ళు వరకు నిలబడి యుండిరి.

సునన్ ఇబ్నే మాజా విశ్లేషకులు ఇంజాజుల్ హాజత్ గారిట్లు వ్రాసిరి. ఆ మహిళ నల్లజాతికి చెందిన వారు, ఆమే పేరును ఇమాం బెహఖి ఉమ్మే మిహ్‌జన్ అని పేర్కొనిరి. ఇబ్నే మందా వారి పేరును ఖర్కాఅ అని పేర్కొనిరి. అనుచరురాలిలో వీరిని పరిగణించిరి. బహుశా ఆమే పేరు ఖర్కాఅ అయి ఉండవచ్చును. కాని ఉమ్మే మిహ్‌జన్ బిరుదు అయి ఉండవచ్చును. అనగా రెండు పేర్లు సరైనవై ఉండవచ్చును.

మరల ప్రస్తావించబడుచున్న అనుచరుడి పేరు హ్రజత్ ముఅవ్విజ్ బిన్ అమ్రూ బిన్ జమూఉ (రజి). హ్రజత్ ముఅవ్విజ్ (రజి) అన్సార్‌కు చెందిన ఖజ్‌రజ్ తెగలోని బనూ హుషైమ్ వంశానికి చెందినవారు.

మరల ప్రస్తావించబడుచున్న అనుచరుడి పేరు హ్రజత్ బిషర్ బిన్ బరాహ్ బిన్ మఅరూర్ (రజి). హ్రజత్ బిషర్ (రజి) అన్సార్‌కు చెందిన ఖజ్‌రుజ్ తెగలోని బనూ ఉబైద్ బిన్ అద్ది వంశానికి చెందినవారు. మరొక కథనములో బనూ సల్మా వంశానికి చెందినవారని పేర్కొనడం జరిగింది.

హ్రజత్ బిషర్ బిన్ బరాఅ (రజి) హ్రజత్ ఖుబైసా బిన్త్ సైఫిని వివాహం చేసుకొనిరి. వారికి ఒక ఆలియా అను ఒక కుమార్తే జన్మించినది. హ్రజత్ ఖుబైసా ఇస్లాంను స్వీకరించి ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేసిరి.

హ్రజత్ అబూ తల్హా (రజి) ఇట్లనిరి. ఉహద్ యుద్ధ సమయంలో నేను తల ఎత్తి చూడగా ప్రతి ఒక్కరు కునుకుపాట్లు పడుచూ తమ ఢాలుపై తలలు వాల్చుతుండిరి. అనగా రాత్రిళ్ళు మేల్కొవడం వలన లేదా చాలా శ్రమించడం వలన ఆ అనుచరులకు దారుణమైన పరిస్థితి ఏర్పడింది. అలాంటి పరిస్థితులలో అల్లాహ్ తాలా వైపు నుండి వారికి ఒక విశ్రాంతిని కల్పించు అవకాశం లభించినది.

హ్రజత్ బిషర్ (రజి) ఖైబర్ యుద్ధంలో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి విషం కలిసిన మేక మాంసంను భుజించారు. ఆ మాంసంను ఒక యూద మహిళ ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు బహుమానంగా పంపెను. హ్రజత్ బిషర్ (రజి) ఒక ముద్దను మింగిన వెంటనే నల్లటి రంగు గల వస్త్రము వలే వారి రంగు మారిపోయింది. బాధ వలన ఒక్క సంవత్సరము వరకు ఇతరుల సహాయం లేకుండా వారు ప్రక్కకు కదిలేవారు కాదు. చివరికి ఆ స్థితిలోనే వారు మృతి చెందారు. కాని వారు భోజనం చేసి అక్కడి నుండి లేవడానికి ముందే ఆ విషం తీవ్రంగా పని చేయడం వలన అక్కడికక్కడే మృతి చెందారని మరొక కథనములో గలదు.

ఈ హదీస్ నుండి కొందరు విశ్లేషకులు, హదీస్ విశ్లేషకులు ఆ బాధ వలనే ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు మృతి చెందారనే భావాలను వ్యక్తపర్చుతుంటారు. ఈ విషయాన్నే వారు ముందర పెట్టుకొని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు షహాదత్ స్థానమును కల్పిస్తుంటారు. కొందరు కల్పించారు కూడ. కాని కథనాలు వారి భావాలను ఖండిస్తున్నాయి.

ఇప్పుడు నేను ఇద్దరు మృతుల వివరాలను తెల్పుచూ వారి పరోక్ష జనాజ నమాజ్‌ను జుమా నమాజ్‌ల తరువాత చదువించెదను. ఇన్నా అల్లాహ్. వారిలో మొదటి వారు గౌ॥ నసీర్ అహ్మద్ గారు. వీరు రాజ్‌పూర్‌కు చెందిన అలీ ముహమ్మద్ గారి కుమారులు. నవంబర్ 21, 2019న 63 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. రెండవ జనాజ అతాఉల్ కరీం ముబష్షిర్ గారిది. వీరి తండ్రి గారి పేరు మియాం అల్లాహ్ దత్తగారు. షేఖూపూర జిల్లా, కిర్తూ గ్రామానికి చెందిన వారు, ప్రస్తుతం వీరు కెనడాలో ఉంటున్నారు. వీరు నవంబర్ 13వ తేదిన 75 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్
క్రీ.శ. 29 నవంబర్ 2019 ( 29 నభువ్వత్ 1398 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతుహు లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

హ్రజత్ యజీద్ బిన్ సాబిత్ (రజి) ఒక బద్రి అనుచరులు. వీరు అన్సార్‌కు చెందిన ఖజ్‌రుజ్ తెగలోని బనూ మాలిక్ బిన్ నజ్జార్ వంశానికి చెందినవారు. హ్రజత్ యజీద్ (రజి) తండ్రి పేరు సాబిత్ బిన్ జహాక్ మరియు తల్లి పేరు నవార్ బిన్త్ మాలిక్. హ్రజత్ యజీద్ (రజి) హ్రజత్ జైద్ బిన్ సాబిత్ (రజి) గారి పెద్ద సోదరులు. (ఉసదుల్ ఘాబా ఫి మాఅరుఫతు స్సహాబ, సంపుటి 2, పుట 137, జైద్ బిన్ సాబిత్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2008) (ఉసదుల్ ఘాబా ఫి మాఅరుఫతు స్సహాబ సంపుటి 4, పుట 677, యజీద్ బిన్ సాబిత్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2008)

హ్రజత్ యజీద్ బిన్ సాబిత్ (రజి) దుబయ్య బిన్త్ సాబిత్‌ను వివాహం చేసుకొనిరి. (అత్తబుకాతుల్ కుబ్రాసంపుటి 3, పుట 254, సాబిత్ బిన్ ఖాలిద్ దారుల్ అహాయుత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ 1996)

వారి గురించి మరల ఇలా పేర్కొనడం జరుగుతుంది. హ్రజత్ యజీద్ బిన్ సాబిత్ (రజి) బదర్ మరియు ఉహద్ యుద్దాలలో పాల్గొన్నారు.

హ్రజత్ యజీద్ బిన్ సాబిత్ (రజి) హిజ్రి 12 సంవత్సరములో హ్రజత్ అబూబకర్ (రజి) ఖిలాఫత్ కాలంలో జరిగిన యమామ యుద్ధంలో వీరమరణం పొందినారు. మరొక కథనము ప్రకారం వారు ఒక బాణము తగలడం వలన తిరుగు ప్రయాణంలో వారు ప్రాణాలు వదిలినట్లు గలదు. ( అల్ ఇస్తియాబ్ ఫి మాఅరుఫతు స్సహాబ సంపుటి 4, పుట 132, యజీద్ బిన్ సాబిత్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002), (కితాబ్ సకాతుల్ ఇబ్నే హబ్బాన్ సంపుటి 1, పుట 468, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1998)

హ్రజత్ యజీద్ బిన్ సాబిత్ ఇలా ఉల్లేఖించిరి. వారు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద కూర్చొని ఉండగా ఒక జనాజ వెళ్ళుచుండెను. దానిని చూసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడిరి. హుజూర్ (స)ను చూసి అనుచరులు కూడ నిలబడిరి. అలా అందరు జనాజ వెళ్ళు వరకు నిలబడి యుండిరి. (సునన్‌నిసాయి, కితాబుల్ జనాయిజ్, హదీస్ 1920).

ఈ కథనమే మరొక ఉల్లేఖనంలో ఈ విధముగా పొందుపర్చడం జరిగింది.

హజ్రత్ యజీద్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. వారు అనుచరులతో కలసి నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో కూర్చొనియుండిరి. ఇంతలోనే వారి ముందు నుండి కొందరు ఒక జనాజను తీసుకవెళ్ళుచుండిరి. ఆ జనాజను చూడగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం లేచి నిలబడిరి. హుజూర్ (స) నిలబడడంను చూసి అనుచరులు కూడ వేగంగా లేచి నిలబడిరి. అలా వారందరు ఆ జనాజ వెళ్ళునంత వరకు అలాగే నిలబడి యుండిరి. హజ్రత్ యజీద్ మరల ఇట్లు తెల్పిరి. దేవుని ప్రమాణం!.హుజూర్ (స) ఏదేని బాధ వలన గాని లేక చోటు సరిపడక పోవడం వలనగాని నిలబడలేదని నేను భావిస్తున్నాను. నా అంచన మేరకు ఆ జనాజ ఒక యూద పురుషునిదై లేదా మహిళదై ఉండవచ్చును. తరువాత ఎన్నడు కూడ మేము హుజూర్ (స)తో హుజూర్ (స) లేచి నిలబడడానికి గల కారణంను అడిగి తెలుసుకోలేదు.

(అల్ ముసన్నఫ్ లి ఇబ్నే అబి షైబతు అనువాదం సంపుటి పుట 732, కితాబుల్ జనాయిజ్, ... హదీస్ 12030, మక్తబ రహ్మనియ లాహోర్)

మరల హజ్రత్ జైద్ బిన్ సాబిత్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఈ కథనము సునన్ నిసాయికి చెందినది. వారందరు ఒకరోజు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు బయటికి వెళ్ళారు. అక్కడ హుజూర్ (స) ఒక క్రొత్త సమాధిని చూసిరి. (ఇది వేరొక కథనము, మరొక ఘటనను గూర్చి ప్రస్తావించడం జరుగుతుంది). వారిట్లు తెల్పిరి. మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి బయటికి వెళ్ళాము, అక్కడ హుజూర్ (స) ఒక నూతన సమాధిని చూసి ఇది ఏవరిది? అని అడిగిరి. అనుచరులు ఇది ఫలాన తెగకు చెందిన ఒక బానిసరాలుది అని సమాధాన మిచ్చిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ బానిసరాలుని గుర్తుపట్టిరి. మరల అనుచరులు ఇలా తెల్పిరి. హుజూర్ (స) ఆమే మధ్యాహ్నా వేళ మృతిచెందినది. ఆ సమయంలో మీరు విశ్రాంతి తీసుకుంటున్నారు. కావున మీకు ఆటంకం కల్గించకూడదని మేము భావించి మీకు సమాచారమునందించ లేదని సమాధానమిచ్చిరి. అందుకు హుజూర్ (స) లేచి నిలబడిరి, అనుచరులందరిని వరుసలో నిల్చోబెట్టిరి. ఆ తరువాత వారు ఆ సమాధిపై నాలుగు తక్బీర్‌లు పలికిరి. అనగా వారి సమాధి ముందు నిలబడి జనాజ నమాజ్‌చదువించిరి. ఆ తరువాత ఇలా ఆదేశించిరి. నేను మీ మధ్యలో ఉన్నంత కాలం మీలో ఎవరు మృతి చెందినను నాకు సమాచారంను అందించండి. ఎందుకనగా నా దుఆ వారి కొరకు కరుణామయముగా మారును. (సునన్ నిసాయి, కితాబుల్ జనాయిజ్ ... హదీస్ 2022)

ఈ కథనమే ముస్లిమ్, సున్ అబూ దావూద్, ఇబ్నే మాజాలో కూడ గలదు. ఇబ్నే మాజాలో ఈ కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ యజీద్ బిన్ సాబిత్ ఇలా ఉల్లేఖించిరి. వారు జైద్ (రజి) కన్న పెద్దవారు.మేము నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో ఒకసారి బయటికి వెళ్ళాము. హుజూర్ (స) జన్నతుల్ బఖీకి చేరుకోగా అక్కడ వారికి ఒక నూతన సమాధి కనిపించినది. హుజూర్ (స) ఆ సమాధిని గూర్చి వివరాలు అడిగి తెలుసుకొనిరి. అందుకు అనుచరులు ఈ సమాధి ఫలాన మహిళది అని సమాధానమిచ్చిరి. కథకుడు మరల ఇలా తెలిపెను. హుజూర్ (స) ఆ మహిళను గుర్తించి, మీరు ఈ మహిళ మరణంను గూర్చి నాకెందుకు సమాచారము ఇవ్వలేదని ప్రశ్నించిరి. అందుకు అనుచరులు "మీరు మధ్యాహ్నం వేళ విశ్రాంతి తీసుకొనుచుండిరి. ఆపై ఆరోజు మీరు ఉపవాసంను కూడ పాటించుచుండిరి. కావున మీకు ఇబ్బంది కల్గించుటకు మేము సుముఖముగా లేకుంటిమి" అని సమాధానమిచ్చిరి. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం "మీరు నాకు తెలియకుండా ఇలాంటి పనులు చేయకండి, నేను మీ మధ్యలో ఉన్నంత కాలం మీలో ఎవరు మృతి చెందినను వెంటనే నాకు కబురు పంపండి. ఎందుకనగా వారి కొరకు నేను చేయు నట్టి దుఆ వారి క్షమాపణలకు మూలమవుతుంది" అని తెల్పిరి. తరువాత హుజూర్ (స) ఆ సమాధి వద్దకు వెళ్ళి దాని ముందు నిలబడగా, మేము హుజూర్ (స) వెనుకాల వరుసలో నిలబడ్డాము. అప్పుడు హుజూర్ (స) నాలుగు తక్బీర్లు పలికి వారి జనాజ నమాజ్ చదువించిరి. ( సునన్ ఇబ్నే మాజా, కితాబుల్ జనాయిజ్, ... హదీస్ 1528).

సహీ బుఖారికి చెందిన మరొక హదీస్ ఈ విధముగా గలదు. ఆ హదీస్‌ను హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. ఒక నల్లజాతికి చెందిన మహిళను గూర్చి ఈ హదీస్ పేర్కొనడం జరిగింది. ఈ హదీస్‌లో ఆ మహిళ మస్జిదే నబ్వీలో ఊడ్చేవారని, వారి సమాధిపై జనాజ నమాజ్ చదువారని గలదు. మస్జిద్ నబ్వీలో ఊడ్చునట్టి ఒక మహిళ ఒకరోజు మృతి చెందినది. కొన్ని రోజుల వరకు ఆ మహిళ కనిపించక పోవడంతో ఆమెను గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగి తెలుసుకొనిరి. అందుకు అనుచరులు ఆ మహిళ మృతి చెందినట్లుగా సమాధానమిచ్చిరి. అందుకు హుజూర్ (స) అలా అయినచో మీరు ఆ మహిళ మరణంను గూర్చి నాకెందుకు కబురు పంపలేదని, ఆ మహిళను ఎక్కడ సమాధి చేశారని ప్రశ్నించిరి. అనుచరులు చూపగా హుజూర్ (స) ఆ మహిళ సమాధి వద్దకు చేరుకొని, ఆమే సమాధిపై జనాజ నమాజ్ చదువించిరి. (సహి బుఖారి కితాబుస్సలాత్,.. హదీస్ 458). ( సహి బుఖారి కితాబుస్సలాత్ బాబ్ అల్ ఖదిమ లిల్ మస్జిద్ హదీస్ 460).

సునన్ ఇబ్నే మాజా విశ్లేషకులు ఇంజాజుల్ హాజత్ గారిట్లు వ్రాసిరి. ఆ మహిళ నల్లజాతికి చెందిన వారు, ఆమే పేరును ఇమాం బెహఖీ ఉమ్మే మిహ్‌జన్ అని పేర్కొనిరి. ఇబ్నే మందా వారి పేరును ఖర్కాఅ అని పేర్కొనిరి. అనుచరురాలిలో వీరిని పరిగణించిరి. బహుశా ఆమే పేరు ఖర్కాఅ అయి ఉండవచ్చును. కాని ఉమ్మే మిహ్‌జన్ బిరుదు అయి ఉండవచ్చును. అనగా రెండు పేర్లు సరైనవై ఉండవచ్చును. (ఇంజాజుల్ హాజతు షరహ్ సునన్ ఇబ్నే మాజా, సంపుటి 4, పుట 332, కితాబుల్ జనాయిజ్, బాబ్ మాజాఅ ఫిస్సలాత్ అలల్ ఖబ్ర్, హదీస్ 1527, దారున్నూర్ ఇస్లామాబాద్ 2011)

మరల ప్రస్తావించబడుచున్న అనుచరుడి పేరు హజ్రత్ ముఅవ్విజ్ బిన్ అమ్రూ బిన్ జమూఉ (రజి). హజ్రత్ ముఅవ్విజ్ (రజి) అన్సార్‌కు చెందిన ఖజ్‌రజ్ తెగలోని బనూ హుస్తైమ్ వంశానికి చెందినవారు. (సీరతున్నబ వియ్యత్ లి ఇబ్నే హష్షామ్, పుట 470, అల్ అన్సార్ వమన్ మాహుం, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2001).

హజ్రత్ ముఅవ్విజ్ (రజి) తండ్రి గారి పేరు అమ్రూ బిన్ జమూహ్ కాగా తల్లి పేరు హింద్ బిన్తే అమ్రూ. హజ్రత్ ముఅవ్విజ్ బిన్ అమ్రూ బిన్ జమూహ్ (రజి) తన ఇద్దరు సోదరులు హజ్రత్ ముఆజ్ (రజి), హజ్రత్ ఖల్లాద్ (రజి)లో కలసి బదర్ యుద్ధంలో పాల్గొనిరి. ఆ తరువాత వారు ఉహద్ యుద్ధంలో కూడ పాల్గొనిరి. ( అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 426-427, ముఅవ్విజ్ బిన్ అమ్రూ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2012).

హజ్రత్ ముఅవ్విజ్ బిన్ అమ్రూ (రజి) తండ్రి అమ్రూ బిన్ జమూహ్ కి కాలులో నొప్పి ఉండడం వలన లేదా కుంటుండడం వలన వీరిని వీరి కుమారులు అనగా హజ్రత్ ముఅవ్విజ్ బిన్ అమ్రూ (రజి) మొ॥ వారు బదర్ యుద్ధంలో పాల్గొనకుండా అడ్డుకున్నారు. వీరిని గూర్చి నేను గత జుమా ప్రసంగంలో కూడ వివరించడం జరిగింది. సంక్షిప్తముగా మరల మీ ముందు ప్రస్తావించెదను. ఉహద్ యుద్ధ సమయంలో హజ్రత్ అమ్రూ బిన్ జమూహ్ (రజి) తమ కుమారులతో " మీరు బదర్ యుద్ధంలో నన్ను పాల్గొనకుండా అడ్డుకున్నారు, కాని ఈ యుద్ధంలో నేను తప్పకుండా పాల్గొంటానని, ఉహద్ యుద్ధంలో పాల్గొనకుండా మీరు నన్ను అడ్డుకోలేరని" తెల్పిరి. అందుకు వారి కుమారులు " మీ కాళ్ళు సరిగా లేవు, మీరు యుద్ధంలో పాల్గొనాలనే తప్పని నిబంధనలేదు. ఇలాంటి పరిస్థితిలో యుద్ధంతప్పనిసరి కాదు అనిపదే పదే నచ్చజెప్పుటకు ప్రయత్నించారు, కాని హజ్రత్ అమ్రూబిన్ జమూహ్ వారి మాటలను వినకుండా ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఇట్లు విన్నవించుకొనిరి. ఓ రసూలుల్లాహ్! నా కుమారులు నా కాలి నొప్పి వలన నేను యుద్ధంలో పాల్గొనకూడదని నన్ను అడ్డుకొంటున్నారు. కాని నేను మాత్రం మీతో పాటు జీహాద్‌లో పాల్గొనాలని ఆకాంక్షిస్తున్నాను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వారితో "మీ పరిస్థితి చూసినచో అల్లాహ్ మీకు వైకల్యాన్ని ఇచ్చాడు, ఇలాంటి పరిస్థితిలో మీరు జీహాద్‌లో పాల్గొనడం తప్పనిసరి కాదు" అని నచ్చజెప్పిరి. కాని మరల హుజూర్ (స) వారిలో ఉన్నటువంటి ఉత్సాహాన్ని చూసి వారిని జీహాద్‌లో పాల్గొనుటకు అనుమతి నిచ్చిరి. పలితముగా హజ్రత్ అమ్రూ బిన్ జమూహ్ (రజి) తమ యుద్ధ సామాగ్రిని తానే సిద్ధము చేసుకున్నారు. ఆపై ఓ అల్లాహ్! నాకు యుద్ధంలో వీరమరణంను ప్రసాధించుము. నెరవేరని కోరికతో, లక్ష్యరహితముగా నన్ను నా కుటుంబ సభ్యులవైపు తీసుకురాకు అని దుఆ చేసుకుంటూ యుద్ధంకు బయలు దేరినారు. చివరికి వారి ఆకాంక్ష నెరవేరింది.

వారు యుద్ధంలోనే వీరమరణంను పొందారు. వీరు వీరమరణం పొందిన తరువాత వీరి శ్రీమతి హింద వీరిని మరియు వీరి సోదరుడు అబ్దుల్లాహ్ బిన్ అమ్రూలను ఒకే వాహానంపై తీసుకెళ్ళి ఇరువురిని ఒకే సమాధిలో సమాధి చేసిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఎవరి హస్తములో నా ప్రాణాలు గలవో వారి ప్రమాణంగా చెబుతున్నాను. నేను అమ్రూను స్వర్గంలో తన కుంటి కాలుతో నడవడంను చూస్తున్నాను. (ఉసదుల్ ఘాబా ఫి మాఅరుఫతు స్సహాబ సంపుటి 4, పుట 195-196, అమ్రూ బిన్ జమూహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2008).

మరల ప్రస్తావించబడుచున్న అనుచరుడి పేరు హజ్రత్ బిషర్ బిన్ బరాహ్ బిన్ మఅరూర్ (రజి). హజ్రత్ బిషర్ (రజి) అన్సార్‌కు చెందిన ఖజ్‌రుజ్ తెగలోని బనూ ఉబైద్ బిన్ అద్ది వంశానికి చెందినవారు. మరొక కథనములో బనూ సల్మా వంశానికి చెందినవారని పేర్కొనడం జరిగింది. (సీరతున్నబవియ్యత్ లి ఇబ్నే హష్షామ్, పుట 471, బాబ్ అల్ అన్సార్ వ మిన్ మఅహుం, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001) ( ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ లి ఇబ్నే అసీర్ సంపుటి 1, పుట 380. బషీర్ బిన్ బరాఅ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2008).

రెండు వేరు వేరు కథనాలను ప్రస్తావించడం జరుగుతుంది.

హజ్రత్ బిషర్ (రజి) తండ్రి పేరు హజ్రత్ బరాఅ బిన్ మఅరూర్ (రజి) కాగా తల్లిపేరు ఖులైదాహ్ బిన్త్ ఖైస్. (అత్తబుకాతుల్‌కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 291, బిషర్ బిన్ బరాఅ (రజి) దారుల్ అహ్‌యా ఉత్తరాసుల్ అరబి 1996).

హజ్రత్ బిషర్ (రజి) తండ్రి బరఅ బిన్ మఅరూర్ (రజి) నిర్ణయించబడిన 12 మంది పర్యవేక్షకులలో ఒకరు. వీరు బనూ సల్మా వంశీయుల పర్యవేక్షకులు. హజ్రత్ బరాఅ (రజి) ప్రస్థానంనకు ఒక మాసం ముందు సఫర్ మాసంలో మృతి చెందిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేసి మదీనాకు చేరుకున్న తరువాత వారి సమాధి వద్దకు చేరుకొని నాలుగు తక్బీరాత్‌లు పఠించి జనాజ నమాజ్ చదువించిరి. (ఉసదుల్ ఘాభా ఫి మఅరుఫతుస్సహాబ లి ఇబ్నే అసీర్. సంపుటి 1, పుట 365-366. బరాఅ బిన్ మఅరూర్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2008).

హజ్రత్ బిషర్ (రజి) తమ తండ్రితో బైఅత్ అక్బా సానియాలో పాల్గొన్నారు. హజ్రత్ బిషర్ బిన్ బరాఅ (రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రత్యేక విల్లుకారులలో ఒకరు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ బిషర్ (రజి)ను మరియు హజ్రత్ వఖ్ది బిన్ అబ్దుల్లాహ్(రజి)ను వీరు మక్కా నుండి మదీనాకు ప్రస్థానం చేసిరి. కావున వీరి ఇరువురి మధ్య సోదరభావంను కుదుర్చిరి. హజ్రత్ బిషర్ (రజి) బదర్, ఉహద్, ఖందఖ్, హుదేబియ్యా, ఖైబర్ యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. (అల్ అసాబ ఫిత్తమీజిస్సహాబ, సంపుటి 1, పుట 426, బిషర్ బిన్ బరాఅ, (రజి) దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2005). (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 291, బిషర్ బిన్ బరాఅ దారుల్ అహ్‌యుత్తూరాసుల్ అరబి, 1996)

అబ్దుర్రహ్మాన్ బిన్ అబ్దుల్లాహ్ ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ బనూ నజ్‌లా! (మరొక కథనములో బనూ సల్మా అని గలదు) మీ నాయకుడు ఎవరు? అని ప్రశ్నించిరి.అందుకు వారు జద్ది ఇబ్నే ఖైస్ అని సమాధానమిచ్చిరి. అతనిని మీరు ఏ ప్రత్యేకత వలన నాయకుడిగా ఎన్నుకున్నారు? అని మరల ప్రశ్నించిరి. అందుకు వారు మా కంటే ఎక్కువ ధనవంతుడు అని, కాని అతనిలో ఉన్నటువంటి లోభితనం వలన మేము అతనిని చెడుగా భావించుచుంటిమి అని సమాధానమిచ్చిరి. చాలా సంపన్నుడు. మరియు వయస్సులో పెద్ద. అందుకే వారిని నాయకుడిగా ఎన్నుకున్నారు. కాని అతనిలో లోభితనం అధికముగా ఉన్నందున వారిని ఇష్టపడలేక పోవుచుండిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం లోభితనం కన్న అధిక జబ్బు మరొకటి ఏమి ఉంటుంది?. ఇలా ఉన్నచో అతడు ఎలా మీకు నాయకుడిగా ఉండగలడు అని మరల ప్రశ్నించిరి. లోభితనం చాలా పెద్ద జబ్బు. ఈ కారణం చేత అతడు మీ నాయకుడిగా వ్యవహరించలేడు. అందుకు వారు ఓ రసూలుల్లాహ్! మరి మీరే ఎవరిని సమర్థుడిగా భావించెదరో వారిని మా నాయకుడిగా నిర్ణయించండి అని విన్నవించుకొనిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బిషర్ బిన్ బరాఅ బిన్ మఅరూర్ (రజి) మీ నాయకుడు అని ప్రకటించిరి. అనగా ఇక్కడ ప్రస్తావించబడుచున్న అనుచరుడు. వారిని గూర్చి మరల ఇలా తెల్పిరి. వీరే మీ నాయకుడు అని తెల్పిరి. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. మీ నాయకుడు తెల్లని రంగు గలవారు, గుండ్రని వెంట్రుకలు ఉన్నటువంటి బిషర్ బిన్ బరాఅ బిన్ మఅరూర్ (రజి) అని తెల్పిరి. (అల్ అసాబ ఫిత్తమీజ్ స్సహాబ, సంపుటి 1, పుట 426-427, బిషర్ బిన్ బరాఅ, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్, 2005) (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 291, బిషర్ బిన్ బరాఅ (రజి) దారుల్ అహ్‌య అత్తరాసుల్ అరబి 1996).

హజ్రత్ బిషర్ బిన్ బరాఅ (రజి) హజ్రత్ ఖుబైసా బిన్త్ సైఫిని వివాహం చేసుకొనిరి. వారికి ఒక ఆలియా అను ఒక కుమార్తె జన్మించినది. హజ్రత్ ఖుబైసా ఇస్లాంను స్వీకరించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేసిరి. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 8, పుట 435, ఖుబైసా బిన్త్ సైఫి (రజి) దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1996).

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. యూదులు ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగలవారితో యుద్ధాలు చేస్తున్న సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించక ముందు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరుతో తమ విజయం కోసం దుఆలు చేసేవారు. అనగా సరస్పరం యుద్ధాలు చేసుకునేవారు, కావున ఏ ప్రవక్త అవతరిస్తాడని భవిష్యవాణి గలదో ఆ ప్రవక్త పేరుతో తమకు విజయం కలగాలని దుఆలు చేసేవారు. అల్లాహ్‌ను యాచించేవారు. కాని అల్లాహ్ తాలా అరబ్‌లో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవతరించిన తరువాత వారే అందరి కన్న ముందుగా వ్యతిరేకించడం ప్రారంభించారు. అనగా ఏ విషయాన్నైతే వారు ప్రచారం చేసేవారో ఆ విషయాన్నే వారు తిరస్కరించడం ప్రారంభించారు. తిరస్కరించేవారి విధానం ఎల్లప్పుడు ఈ విధముగానే ఉంటుంది. హజ్రత్ మఅజ్ బిన్ జబల్ (రజి) మరియు హజ్రత్ బిషర్ బిన్ బరఅ (రజి) మరియు దావూద్ బిన్ సల్మా (రజి) లు ఒకరోజు ఇలా సంభోదించిరి. ఓ యూద వర్గీయులారా! మీరు అల్లాహ్‌కు భయపడుము. ఇస్లాంను స్వీకరించుము. గతంలో మీరు ముహమ్మద్ పేరు గల ప్రవక్త పేరుతో మాపై మీకు విజయం లభించాలని ప్రార్థనలు చేసేవారు. మేము అన్యారాధన చేసేవారము. హజ్రత్ బిషర్ బిన్ బరాఅ(రజి) ఇట్లు సంభోదించిరి. మేము విగ్రహారాదనలు చేసేవారము, కాని మీరు మాత్రం ఫలాన ప్రవక్త అవతరించే సమయం ఆసన్నమైనదని మాకు నచ్చజెప్పేవారు. నేడు ఆ ప్రవక్త అవతరించెను. కావున మీరు ఆ ప్రవక్తను ఎందుకు విశ్వసించడం లేదు. బనూ నజీర్ తెగకు చెందిన సల్లార్ బిన్ మిష్కమ్ యూదుడు (సల్లార్ బిన్ మిష్కమ్ అను యూదుడు బనూ నజీర్ తెగ నాయకుడు, వారి సంపత్తిపై పర్యవేక్షకుడిగా ఉండేవాడు. ఇతడు ఖైబర్ యుద్ధంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు విషయమిచ్చిన జైనబ్ బిన్త్ హారిస అను మహిళ భర్త.) సమాధానమిస్తూ " ఆ ప్రవక్త మా వద్దకు మేము గుర్తుపట్టునట్టి సంకేతములతో రాలేదు, మేము మీతో ప్రస్తావించిన ప్రవక్త కూడ వీరు కాదు" అని తెలిపెను. వారు చెప్పిన సంకేతాలన్ని పూర్తిగావించ బడ్డాయి. అయినా కూడ మేము గుర్తించుటకు కావలసిన సంకేతాలను తీసుకురాలేదని వాదనలు చేస్తున్నారు. అందుకే మేము స్వీకరించడం లేదని తెలిపారు. అప్పుడు అల్లాహ్ తాలా ఈ

وَلَمَّا جَآءَهُمْ كِتٰبٌ مِّنْ عِنْدِ اللّٰهِ
مُصَدِّقٌ لِّمَا مَعَهُمْ ۙ وَكَانُوْا مِنْ قَبْلُ
يَسْتَفْتِحُوْنَ عَلَى الَّذِيْنَ كَفَرُوْا ۚ فَلَمَّا
جَآءَهُمْ مَّا عَرَفُوْا كَفَرُوْا بِهٖ ۡ فَلَعْنَةُ
اللّٰهِ عَلَى الْكٰفِرِيْنَ ۝٩٠

సూక్తిని అవతరించెను. అనగా వారి వద్ద ఉన్న దానిని (బోధనను) దృవపర్చునట్టి గ్రంథము వారికి అల్లాహ్ వైపు నుండి రాక ముందు వారు విశ్వాస రహితులకు వ్యతిరేకముగా అల్లాహ్‌తో సహాయము కోరేవారు. అది వారి వద్దకు వచ్చినప్పుడు వారు దానిని గుర్తించిరి. అయినను దానిని నిరాకరించిరి. కనుక విశ్వాస రహితులపై అల్లాహ్ శాపము పడుగాకా!. (బఖ్రహ్:90)

(సీరతున్నబవియ్యా లి ఇబ్నే హష్షామ్, పుట 381, మా నుజుల్ మిన్ బక్రతి ఫి మునాఫికీన్ వ యహూద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్

2001) (సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హాష్షామ్ పుట 512, ఘజ్వతుసవీక్ పుట 698, ఖిస్సతు ష్షాఅత్త ముస్మవియతు దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001). (రోజుల్ అన్ఫ్ ఫి షరహ్ సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, సంపుటి 2, పుట 325, బాబ్ కాహిన ఖురైష్ మక్తబ ఇబ్నే తైమీమా 1990).

హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ ఇట్లు ఉల్లేఖించిరి. ఉహద్ యుద్ధ విజయం తిరుగపడినప్పుడు నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపంలో ఉన్నాను. ఆ స్థితిలో మేమందరం భయాందోళనలో ఉండగా మాకు ఒక్కసారిగా నిద్ర పట్టింది. బహుశా నిద్రమత్తు ఆవహించింది. మా తలలు వంగిపోవడం వలన మా గడ్డము మా చాతికి తగులెను. అనగా నిద్ర మరియు ఆలసత్వం వలన మా తలలు క్రిందికి వంగిపోయాయి. మరల ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణం! మాకు ముఅత్తిబ్ ఖుషైర్ పిలుపు మాకు నిద్రలో వినిపిస్తున్నట్లు గోచరించ సాగింది. ఒకవేళ మాకు నిర్ణయం తీసుకునే అవకాశం లభించినచో మేము ఈ రోజు ఇక్కడ ఈ విధముగా వీరమరణం పొందేవారము కాదు అని అంటున్నట్లు గలదు. ముఅత్తిబ్ బిన్ ఖుషైర్ అన్సారి అనుచరుడు. బైఅత్ అక్బా మరియు బదర్, ఉహద్ యుద్ధాలలో వీరు పాల్గొన్నారు. వారు స్వప్నంలో నాతో పలికిన పదాలను నేను గుర్తుంచుకున్నాను. ఈ భయాందోళన సందర్భమును గూర్చియే అల్లాహ్ తాలా ఈ సూక్తిని అవతరింపజేసెను.

ثُمَّ اَنْزَلَ عَلَيْكُمْ مِّنْۢ بَعْدِ الْغَمِّ اَمَنَةً
نُّعَاسًا يَّغْشٰى طَآئِفَةً مِّنْكُمْ
وَطَآئِفَةٌ قَدْ اَهَمَّتْهُمْ اَنْفُسُهُمْ
يَظُنُّوْنَ بِاللّٰهِ غَيْرَ الْحَقِّ ظَنَّ الْجَاهِلِيَّةِ
يَقُوْلُوْنَ هَلْ لَّنَا مِنَ الْاَمْرِ مِنْ شَيْءٍ
قُلْ اِنَّ الْاَمْرَ كُلَّهٗ لِلّٰهِ

అనగా ఈ దు:ఖము తరువాత అతడు మీలో ఒక పక్షము వారికి నిద్రా పరవశులను చేయునట్టి శాంతిని ప్రసాదించెను. ఒక పక్షము వారు తమ ప్రాణముల కొరకు పెనుగులాడుచూ అజ్ఞానుల వలే అల్లాహ్‌ను గూర్చి అసంబద్ధములైన సందేహములను వెలుబుచ్చుచుండిరి. వారిట్లనుచుండిరి. " ముఖ్యమైన తీర్పులలో మాకు ఏదేని భాగమున్నదా?". నీవిట్లనుము. " నిశ్చయముగా తీర్పు చేయు అధికరమంతయు అల్లాహ్‌కే గలదు." (ఆలే ఇమ్రాన్: 155)

హజ్రత్ కాఅబ్ బిన్ అమ్రూ అన్సారి(రజి) ఇట్లు ఉల్లేఖించిరి. ఉహద్ యుద్ధము నందు ఒక సందర్భములో నేను మా తెగకు చెందిన 14 మందితో కలసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట కూర్చున్నాము. ఆ సమయంలో మాపై కునుకుపాటు ఆవహించింది. అది శాంతిని చేకూర్చునట్లు గలదు. అనగా మనశ్శాంతిని చేకూర్చునట్లు గలదు. యుద్ధ వాతవరణమే అయినప్పటికి ఆ నిద్ర మాకు పూర్తి విశ్రాంతిని కల్గించింది. అందరు గురుకలు పెట్టి గాఢమైన నిద్రలోకి జారుకున్నారు. కొన్ని సందర్భాలలో ఇలాంటి స్థితులు కూడ వచ్చాయి. నేను అక్కడ చూశాను. హజ్రత్ బిషర్ బిన్ బరాఅ బిన్ మఅరూర్ (రజి) చేతిలో నుండి వారి ఖడ్గము జారి పడింది. వారి ఖడ్గము పడిపోయిందనే ద్యాస కూడ వారికి లేని పరిస్థితి. ఒకవైపు మాపై శత్రువులు దాడి చేయుచుండిరి. (సీరత్ హల్బియాసంపుటి 2, పుట 310, బాబ్ జికర్ ముఘాజియత్ ఘజ్వ ఉహద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002).

మొత్తానికి వారికి వారి ఖడ్గము క్రింద పడిందనే విషయం తెలిసి ఉండ వచ్చును. ఎందుకనగా వారి ఆ సమయంలో నిద్రించు చుండిరి. వారి చేతిలో ఉన్నటు వంటి ఆయుధాలు బలంగా ఉండేవి. అవి క్రింద పడినచో వారు మ్రొగ్గేవారు. మొత్తానికి ఇక్కడ ముఅస్ అనే పదం వాడబడింది. దాని వివరణ, విశ్లేషణ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహు తాలా ఒక తరగతి సమయంలో ఈ విధముగా తెల్పిరి.

అమనతన్ నుఅసన్ అనే పదం వివిధ సందర్భాలలో వివిద రకాలుగా అనువదించబడింది. దాని సారంశమేమనగా బాధ తరువాత మీకు కొంత విశ్రాంతిని కల్పించడం జరిగింది. ఒక విధముగా అది మీకు నిద్రవలె గలదు. శాంతిప్రదమైన నిద్రను కల్పించడం జరిగింది. ఒక విధముగా వారు కొద్ది సేపటి వరకు నిద్రించినట్లుగా చెప్పుకోవచ్చును.

ఈ అమనతన్ నుఆసన్ యొక్క అర్థమేమనగా, కునుకుపాటు సమయంలో తలలు వంచుకొని గాఢమైన నిద్రలోకి జారిపోవడం. కాని ఇక్కడ నఅసా అర్థం పైన పేర్కొన్నట్లుగా కాదు. మేలుకువ మరియు నిద్రపట్టు మధ్య సమయంలోని స్థితి అనగా కునుకుపాటు. నిద్రకు ఉపక్రమించుటకు ముందు అవయవాలన్ని విశ్రాంతి తీసుకొను ఒక సందర్భము వస్తుంది. ఆ సమయంలో మనశ్శాంతి లభిస్తుంది. గాఢమైన మనశ్శాంతి లభిస్తుంది. ఆ మనశ్శాంతి అదే విధముగా కొనసాగినచో నిద్రలోకి జారుకోవడం జరుగుతుంది. ఇలాంటి పరిస్థితులలో ఒకవేళ మానవుడు నడుస్తున్నా కూడ క్రిందపడిపోడు. క్రిందపడిపోవడానికి ముందు అతడు తుళ్ళుతాడు. ఫలితముగా అతనికి అతడు ఏ పరిస్థితులలో ఉన్నాడో తెలుస్తుంది. కాని ఒకవేళ అతనికి నిద్ర వచ్చినట్లైయితే తన అవయవాలపై, తన స్థితిపై తనకే ఎలాంటి అవగాహన ఉండదు. బహుశా బిషర్ బిన్ బరాఅ (రజి)కు ఇలాంటి స్థితియేలోనే గాఢమైన నిద్రవచ్చి ఉండవచ్చును. కాని అది యుద్ధ వాతవరణమే అయినప్పటికి వారికి తృప్తిగా నిద్రపోయే అవకాశం లభించింది. ఒకవేళ మానవుడు క్రిందపడిపోయినచో ఇది సరైనచో ఆ నిద్రవలనే బహుశా వారి చేతిలో నుండి ఖడ్గము క్రిందపడిపోయి ఉండవచ్చును. మొత్తానికి ఇలాంటి పరిస్థితులలో ఏం జరుగుతున్నది అనే విషయం వారికి తెలుస్తూనే ఉంటుంది. ఒకవేళ గాఢమైన నిద్రలోకి జారుకున్నచో తుళ్ళిపడగానే మరల మెలుకువ వస్తుంది. అందుకే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. నేను మీకు నిద్రలో లభించినట్టి సౌకర్యవంతమైన విశ్రాంతిని కల్పించాను. కాని అది మీ అవయవాలను, మీ ఆయుధాలను మర్చిపోవునట్టి నిద్రకాదు. అది మీ అలసటను తీర్చినది కాని మిమ్ములను మీ బాధ్యతల నుండి మరిపింప జేయలేదు.

హజ్రత్ అబూ తల్హా (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఇది బుఖారికి చెందిన హదీస్. అందులో ఇలా గలదు. ఉహద్ యుద్ధ సమయంలో మాకు ఒక్కసారిగా కునుకుపాటు ఆవహించినది. దీనిని గూర్చి పైన కూడ చర్చించడం జరిగింది. హజ్రత్ తల్హా (రజి) ఇట్లనిరి. ఖడ్గము నా చేతిలో నుండి క్రిందపడుటకు సిద్ధముగా ఉండేది. కాని నేను దానిని గట్టిగా పట్టుకునేవాడిని. కావున హదీస్ స్పష్టముగా తెల్పునదేమనగా అది చేతిలోని వస్తువులను క్రిందపడిపోయేటట్లు చేయు లేదా నడుస్తూ నడుస్తూ క్రిందపడిపోయే విధమైన గాఢనిద్రకాదు. మనశ్శాంతి, విశ్రాంతి లభించేది. అయినా కూడ ఒక స్థాయి వరకు మేము మా ఆయుధాలను గట్టిగా పట్టుకునే తెలివిలో ఉన్నాము. అది క్రిందపడుటకు వంగుచుండగా మేము దానిని గట్టిగా పట్టుకునేవారము. అనగా ఈ నిద్రావస్థ ఒక్కసారిగా ఆవహించినది కాదు. ఈ స్థితి కొంత సమయం వరకు వారిపై మెళ్ళమెళ్ళగా ఆవహించినది.

తిర్మిజి అబువాబు త్తఫ్సీర్‌లో ఈ విధముగా గలదు. హజ్రత్ అబూ తల్హా (రజి) ఇట్లనిరి. ఉహద్ యుద్ధ సమయంలో నేను తల ఎత్తి చూడగా ప్రతి ఒక్కరు కునుకుపాట్లు పడుచూ తమ ఢాలుపై తలలు వాల్చుతుండిరి. అనగా రాత్రిళ్ళు మేల్కొవడం వలన లేదా చాలా శ్రమించడం వలన ఆ ఆనుచరులకు దారుణమైన పరిస్థితి ఏర్పడింది. అలాంటి పరిస్థితులలో అల్లాహ్ తాలా వైపు నుండి వారికి ఒక విశ్రాంతిని కల్పించు అవకాశం లభించినది. మరల ఇట్లనిరి. చూడడానికి సాధారణ స్థితిలాగే కనిపిస్తుంది. అంతేగాని

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

హజ్రత్ అమీరుల్ మోమినీన్

మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag*

యాదృశ్చికముగా కేవలం ఎవరో ఒకరిపైనే ఇలాంటి స్థితి ఏర్పడలేదు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్(రాబేహ్ రహ్మాహుల్లాహ్ ఇలా వ్రాసిరి. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి యుద్ధంలో శత్రువులతో పోరాడు సైనికులందరిపై ఒక్కసారిగా ఆకాశం నుండి ఒక ప్రత్యేక స్థితి వారిపై దిగి వారిని కప్పివేసింది. ఆ సమయంలో వారికి తమ అవయవాలకు విశ్రాంతి చేకూర్చుట, తమను తాము మరల శక్తివంతులుగా మరల్చుకొనుటకు విశ్రాంతి కావలసి యుండెను. అది నిద్రించు సమయం కాదు. ఇలాంటి పరిస్థితులు ఇలాంటి సమస్యలు ఏర్పడినప్పుడు మానవులపై చాలా భారం పడుతుంది. కావున సైనికులందరు ఎదురుగా శత్రువులు ఉన్నప్పటికి, యుద్ధం జరుగుచున్నప్పటికి ఒక్కసారిగా అందరు నిద్రావాస్థలోకి జారుకోవడం అద్భుతమైన విషయం. ఇదొక మహత్యం. యాదృశ్చికం కాదు. కొన్ని సార్లు కొందరి విషయంలో ఇలా జరుగుతుంది. అంత మాత్రమున ఇది యాధృశ్చికం అనబడదు. ఆ సమయంలో అల్లహ్ తాలా వైపునుండి వారి కొరకు ఒక విశ్రాంతి నిచ్చు స్థితి ఇది. (దర్సుల్ ఖుర్ఆన్, బోధకులు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్(రాబేహ్ (రహ్మ) ఫిబ్రవరి 17, 1994, రమజానుల్ ముబారక్ 6వ)

హజ్రత్ బిషర్ (రజి) ఖైబర్ యుద్ధంలో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి విషం కలిసిన మేక మాంసంను భుజించారు. ఆ మాంసంను ఒక యూద మహిళ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు బహుమానంగా పంపెను. హజ్రత్ బిషర్ (రజి) ఒక ముద్దను మింగిన వెంటనే నల్లటి రంగు గల వస్త్రము వలే వారి రంగు మారిపోయింది. బాధ వలన ఒక్క సంవత్సరము వరకు ఇతరుల సహాయం లేకుండా వారు ప్రక్కకు కదిలేవారు కాదు. చివరికి ఆ స్థితిలోనే వారు మృతి చెందారు. కాని వారు భోజనం చేసి అక్కడి నుండి లేవడానికి ముందే ఆ విషం తీవ్రంగా పని చేయడం వలన అక్కడికక్కడే మృతి చెందారని మరొక కథనములో గలదు. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 291, బిషర్ బిన్ బరాఅ, దారుల్ అహయా అత్తరాసుల్ అరబి 1996).

హజ్రత్ బషీర్ బిన్ బరాఅ (రజి) మృతి చెందినప్పుడు వారి తల్లిగారికి చాలా దు:ఖం కల్గింది. వారు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం బిషర్ మృతి బనూ సల్మా వారిని కృంగదీయునా?. బనూ సల్మాకు చెందినవారు మృతి చెందుతూనే ఉంటారు. మృతులు ఒకరికొకరు గుర్తుంచుకొందురా?. ఎవరైతే ఇలాంటి దారుణానికి పాల్పడ్డారో వారు తప్పక నాశనమగుదురు. కాని మృతులు ఒకరికొకరు గుర్తుపట్టుకొందురా? బిషర్ తరుపున సలాంలు చెప్పవచ్చునా? అని ప్రశ్నించిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ ఉమ్మే బషీర్! అవును ఎవరి చేతిలో నాప్రాణాలు ఉన్నాయో వారి సాక్షిగా తెల్పుచున్నాను చెట్లమీద కూర్చున్న పక్షులు ఒకటి మరొక దానిని గుర్తుపట్టినట్టుగా స్వర్గస్తులందరు ఒకరినొకరు గుర్తుపట్టుకొందురు అని సమాధానమిచ్చిరి. (సబీలుల హుదా వర్రషీద్, సంపుటి 3, పుట 132, ఫి తన్‌బియాతు అలా బఅజు ఫవాఇద్ తతఅల్లుకు బి ఖిస్సతుల్ మెహరాజ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993)

అనగా ఒకవేళ ఒకరినొకరు గుర్తుపట్టుకొనుచున్నచో మృతి చెందువారి ద్వారా బిషర్ కు సలాంలు చేప్పవచ్చునని భావన.

మరొక కథనములో ఈ విధముగా గలదు. బనూ సల్మా తెగకు చెందిన వారిలో ఎవరైన మృతి చెందుటకు సిద్ధముగా ఉన్నచో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా బిషర్ (రజి) తల్లిగారు ఆ చివరి దశలో ఉన్న వ్యక్తి వద్దకు వెళ్ళి ఓ వ్యక్తి! నీకు సలాములు తెలుపగా వారు కూడ తిరిగి సలాములు తెలిపేవారు. ఆ తరువాత బిషర్‌కు నా సలాంలు తెలుపమని వారికి సూచించేవారు. (మిర్కాతుల్ మఫాతిఉ షరహ్ మిష్కాతుల్ మిస్బహి సంపుటి 4, పుట 99, కితాబుల్ జనాయిజ్‌బాబ్ మా యఖూలు ఇంద మిన్ హజరల్ మౌత్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)

బనూ సల్మాతెగకు చెందినవారిలో ఎవరైన చివరి క్షణాలలో ఉన్నట్లయితే వీరు వారి వద్దకు వెళ్ళి బిషర్‌కు సలాంలు తెలుపుము అని సందేశాన్ని ఇచ్చేవారు. బనూ సల్మాకు చెందిన వారితోనే సలాంలు పంపేవారు. బహుశా నేను ముందుగా శత్రువులతో అని భావించాను. ఇక్కడ శత్రువుల ప్రస్తావన లేదు. బిషర్ మృతి చెందడం వలన బనూ సల్మా నాశనమగును, మృతులు ఒకరు మరొకరిని గుర్తుపట్టగలరా? అనేది వారి సంభాషణ విధానం మాత్రమే. అనగా బిషర్ మృతి వలన బనూ సల్మా వారికి చాలా దు:ఖం కల్గుతుంది. బిషర్‌కు సలాంలు పంపగలమా?. అని విన్నవించుకోగా అందుకు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును అని సమాధానమిచ్చిరి. అందువలన బిషర్ తల్లి ప్రతి మరణించిన వ్యక్తి ద్వారా స్వర్గమునకు వెళ్ళిన తరువాత బిషర్‌కు సలాంలు తెలుపమని తెలిపేవారు.

మరొక కథనములో ఇలా గలదు. హజ్రత్ బిషర్ గారి సోదరి బిషర్ గారి చివరి క్షణాలలో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకోగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఖైబర్ ప్రాంతంలో నేను నీ సోదరుడితో కలసి చేసిన విషభోజనం వలన నా నరాలు తెగుచున్నట్లుగా అనిపిస్తుందని అనిరి. (సీరతుల్ హల్బియా సంపుటి 3, పుట 82, బాబ్ జికర్ ముఘాజి, ఘజ్వతు ఖైబర్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002).

ఈ ఘటనను గూర్చి ప్రస్తావించుతూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇట్లు విషదీకరించిరి.

ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు జంతువు యొక్క ఏ భాగపు మాంసము ఎక్కువ ఇష్టము అని ఒక యూద మహిళ అనుచరులను అడిగినది. అందుకు అనుచరులు హుజూర్ (స)కు చేతి భాగపు మాంసము చాలా ఇష్టమని సమాధానమిచ్చిరి. అప్పుడు ఆ మహిళ ఒక మేకను కోసి రాళ్ళపై దాని మాంసమును కాల్చి ఆ తరువాత ఆ మాంసములో విషమును కల్పినది. ప్రత్యేకించి చేతి భాగపు మాంసములో ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ మాంసమే ఇష్టమని తెలుపడం జరిగింది. సూర్యాస్తమయం తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాయంత్రం వేళ నమాజ్ సల్పి తమ గుడారము వైపు వచ్చుచుండిరి. ఆ సమయంలో హుజూర్ (స) గారి గుడారము వద్ద ఒక మహిళ కూర్చొని ఉండుటకు హుజూర్ (స) గమనించిరి. హుజూర్ (స) ఆ మహిళతో ఓ మహిళ నీకు ఇక్కడ ఏం పని ? అని ప్రశ్నించిరి. అందుకు ఆ మహిళ ఓ అబుల్ ఖాసిం! నేను నీ కోసం ఒక బహుమానంను తీసుకవచ్చాను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో ఈ మహిళ తీసుకవచ్చిన కానుకను తీసుకొనుము అని ఆదేశించిరి. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం భోజనానికి కూర్చొనగా ఆ కాల్చిన మాంసమును కూడ తీసుకవచ్చిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అందులో నుండి ఒక ముద్ద మాత్రమే భుజించిరి. హుజూర్ (స)తో పాటు వారి అనుచరుడు హజ్రత్ బిషర్ బిన్ బరాఅ (రజి) కూడ ఒక ముద్దను భుజించెను. మొత్తానికి చారిత్రక పుస్తకాలలో హజ్రత్ బిషర్ బిన్ బరాఅ పేరును బషీర్ బిన్ బరాఅ అని కూడ పేర్కొనడం జరిగింది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇక్కడ బషీర్ బిన్ బరాఅ అని వ్రాసినారు. అనగా బిషర్ బిన్ బరాఅయే అని అర్థం. ఇంతలోనే ఇతర అనుచరులు కూడ మాంసమును భుజించుటకు చేయి వేయసాగిరి. అప్పుడు హుజూర్ (స) మీరు తినకండి, ఆ చేతి మాంసంలో విషయం కల్పినదని నాకు చెప్పుతున్నది అని అనుచరులను అడ్డుకొనిరి. అనగా ఇక్కడ హుజూర్

**ఇమామ్ వాఖ్యములు**

**"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)**

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

**ఇమామ్ వాఖ్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

(స) కు దైవవాణి అందినది అని అర్థం కాదు. అరబ్ జాతీయ పదాలు ఇలాగే ఉంటాయి. అనగా ఆ మాంసమును నేను రుచి చూడగా అందులో విషం ఉన్నదనే విషయం అర్థమైనదని భావం. కావున ఇక్కడ ఆ చేతి మాంసము చెప్పిందని ఏ మాత్రం అర్థం కాదు. వారి జాతీయ పదాలు ఆ విధముగా ఉన్నాయి. మొత్తానికి దాని అర్థమేమనగా నేను ఆ మాంసమును రుచి చూడగా అందులో విషం కలుపారని అర్థమవుతుందని హుజూర్ (స) తెల్పిరి. కావున రెండవ వాక్యము ఈ అర్థాన్నే తెలియపరుస్తుంది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) విశ్లేషిస్తూ ఈ విధముగా ఉదాహరణలు ఇచ్చారు. పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ హజ్రత్ మూసా (అ) కాలంలో అక్కడ ఒక గోడ కూలిపోవాలని అనుకుంటుంది అని జరిగిన ఘటణను గూర్చి ప్రస్తావించినది. దాని అర్థమేమనగా ఆ గోడ కూలిపోవుటకు సిద్ధముగా ఉన్నది. కావున ఇక్కడ కూడ ఇదే అర్థము వచ్చును. సామేతలలో ప్రస్తావించడం జరిగింది. మరల వారు ఇట్లనిరి. అందుకు బషీర్ ఇట్లనిరి. అనగా బిషర్ బిన్ బరాఅ (రజి). మీకు గౌరవాన్ని ప్రసాదించిన ఆ దేవుని ప్రమాణం! నాకు కూడ ఈ మాంసంలో విషం కలిపారని అర్థమవుచున్నది అని తెల్పిరి. దీనిని విసిరివేయాలని నా మనస్సు కోరుచుండెను. కాని ఒకవేళ నేను అలా చేసినచో బహుశా మీకు నచ్చకపోవచ్చును, ఆపై మీ భోజనంను చెడగొట్టిన వాడనవుతానని భావించాను తెల్పిరి. నా మనస్సు శంకించుచుండెను. మొత్తానికి ఏదో కలిపారని గ్రహించాను. మీరు ఆ మాంసము ముక్కను ఆరగించగానే నేను కూడ మిమ్ము అనుసరిస్తూ ఆ మాంసం నుండి ఆరగించడం ప్రారంభించాను. కొంత సమయంలోనే బిషర్ ఆరోగ్యం క్షిణించసాగింది. కొన్ని కథనాలలో వారు ఖైబర్‌లోనే మరణించినట్లు గలదు. మరి కొన్ని కథనాలలో వారు కొంత కాలం అనారోగ్యముగా ఉన్నారు, ఆ తరువాత మృతి చెందారని గలదు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మాంసంలో నుండి కొంత మాంసాన్ని ఒక కుక్కకు వేసిరి. దానిని తినగానే ఆ కుక్క మరణించింది. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళను పిలిపించి, నీవు ఈ మేక మాంసములో విషం కలిపావా? అని ప్రశ్నించిరి. అందుకు ఆ మహిళ నీకు ఈ విషయం ఎవరు తెలిపారని అడిగిరి. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతిలో మేక చేతి మాంసం గలదు. కావున హుజూర్ (స) నాకు ఈ చేయి మాంసం చెప్పినదని సమాధానమిచ్చిరి. అప్పుడు ఆ మహిళ హుజూర్ (స)కు ఆ రహస్యం తెలిసింది అని గ్రహించి విషం కల్పినట్లు స్వయముగా స్వీకరించింది. అందుకు హుజూర్ (స) ఇంతటి ఘోరానికి పాల్పడడానికి గల కారణమేమిటి? అని మరల ఆ మహిళను ప్రశ్నించిరి. అందుకు ఆ మహిళ నా జాతి వారితో మీరు యుద్ధం చేయుచున్నారు. నా బంధుమిత్రువులు ఈ యుద్ధంలో మరణించారు. కావున ప్రతీకారంగా నేను మీకు విషం ఇవ్వాలని భావించాను. ఒకవేళ మీరు ప్రాపాంచిక రీత్య ప్రకటించుకున్నచో మీరు ఈ విషానికి బలి అయ్యిపోవుదురు. మాకు స్వతంత్రము లభించును. ఒకవేళ మీరు నిజానికి దైవ ప్రవక్తయే అయినచో ఆ దైవమే మిమ్ము కాపాడును అనే ఉద్దేశంతో నేను ఇలా చేశాను అని సమాధానమిచ్చినది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళ సమాధానమును ఆలకించి ఆమేను క్షమించి వేసిరి. ఈ నేరానికి ఆమేకు విధించవలసిన మరణశిక్షను కూడ హుజూర్ (స) విధించలేకపోయిరి. తమ వారిని తమ మిత్రులను హత్య చేయువారిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విధముగా క్షమించేవారో ఈ ఘటనే మనకు స్పష్టముగా తెల్పుతుంది. వాస్తవానికి ఒకరిని క్షమించి వేయడం వలన సమాజంలో అల్లరులు, దురాగతాలు ఎక్కువవుతాయని భావించిన సమయంలోనే హుజూర్ (స) దోషులను శిక్షించేవారు. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 327-329).

మొత్తానికి ఇదొక సాధారణ ప్రభావంను కల్గిఉండును. కొందరు వ్యతిరేకులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంగారు ఆ విష ప్రభావం వలనే మృతి చెందారని ఆరోపణలు చేస్తుంటారు. చారిత్రక, జీవిత గ్రంథాల నుండి ఈ అంశంపై చర్చలు కూడ జరిగాయి. కొందరు జీవిత చరిత్రలు వ్రాయువారు నేను పైన పేర్కొన్నట్లుగా ఆ విష ప్రభావం వలనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారని తెల్పునట్టి ఆయా హదీస్‌లను స్వీకరిస్తూ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు షహాదత్ వీరమరణపు స్థానమును కల్పిస్తుంటారు. వాస్తవానికి అది నిజము కాదు. ఈ అంశంపై మన పరిశోధన కమిటి సభ్యులు కూడ నాకు ఒక విషయాన్ని వ్రాసి పంపించారు. ఆ విషయాన్ని కూడ నేను మీ ముందు చదువి వినిపించెదను. ఈ అంశంపై వారిట్లు తెల్పుచున్నారు. చరిత్రకు చెందిన గ్రంథాల ద్వారనైన, జీవిత చరిత్రకు చెందిన గ్రంథాల ద్వారనైన హదీస్‌ల ద్వారా నైన నిరూపితమై ఏకభవించు విషయమేమనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విష ప్రభావం వలన మృతి చెందలేదు. ఎవరైన విషప్రభావంతో మృతి చెందినారని వాదించినచో వారికి పూర్తి అవగాహనలేదని గాని వారు కావలనే ఇలా ఆరోపణలు చేయుచున్నారని భావించడం జరుగుతుంది. గుర్తుంచుకోవలసిన విషయమేమనగా విష ప్రయోగం ఖైబర్ యుద్ధ సమయంలో జరిగింది. ఈ ఘటణ హిజ్రి 6వ సంవత్సరము చివరిలో లేదా 7 సంవత్సరము మధ్యలో గాని లేదా చివరిలోని జరిగి ఉండవచ్చును. ఆ తరువాత కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నాలుగు సంవత్సరాల పాటు జీవించే ఉన్నారు. సాధారణమైన జీవితాన్నే జీవించారు. అంతేగాకా యుద్ధాలలో పాల్గొనేవారు, నమాజ్‌లు సలుపేవారు, ఇతర అన్ని రకాల ధార్మిక, పరిపాలన పరమైన వ్యవహారాలన్నింటిని నిర్వహించారు. వాటిలో ఏ మాత్రం తేడా రానివ్వలేదు. బహుశా 4 సంవత్సరాల తరువాత జ్వరం, తల నొప్పి రావడం, ఆ తరువాత మృతి చెందడం వంటి వాటిని చూసినచో హుజూర్ (స) విష ప్రయోగం వలన మృతి చెందారని ఏ వివేకవంతుడు కూడ వాదించడు. జరిగిన పొరపాటు ఏమిటనగా, బుఖారి మరియు ఇతర అహదీస్ గ్రంథాలలో ఒక కథనము గలదు. దానిని సరిగా అర్థం చేసుకోకపోవడం వలనే విష ప్రయోగం వలన మృతి చెందారనే అర్థాలను తీసుకున్నారు. వాస్తవానికి ఇది సరైనది కాదు. బుఖారిలో ఉన్నటువంటి హదీస్ భావమేమనగా, హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చివరి క్షణాలలో ఇలా తెలిపేవారు. ఆయిషా! ఖైబర్‌లో తిన్న విషభోజనం నాకు నేటికి బాధను కల్గిస్తుంది. నేడు కూడ నాకు ఆ విషం వలన నా నరాలు తెగిపోవుచున్నట్లు అనిపిస్తుంది. (సహి బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ మరజున్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం వ వఫాతిహి హదీస్ 4428).

ఈ హదీస్ నుండి కొందరు విశ్లేషకులు, హదీస్ విశ్లేషకులు ఆ బాధ వలనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు మృతి చెందారనే భావాలను వ్యక్తపర్చుతుంటారు. ఈ విషయాన్నే వారు ముందర పెట్టుకొని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు షహాదత్ స్థానమును కల్పిస్తుంటారు. కొందరు కల్పించారు కూడ. కాని కథనాలు వారి భావాలను ఖండిస్తున్నాయి. ఆ హదీస్‌లో కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కల్గిన బాధను గూర్చియే గలదు. కొన్ని కొన్ని సందర్భాలలో పాత నొప్పులు, గాయాలు వయస్సు మళ్ళిన తరువాత ప్రభావాన్ని చూపుతాయనే విషయం సహజంగా అందరికి తెలుసు. కావున ఖైబర్ యుద్ధ సమయంలో హుజూర్ (స) భుజించిన మాంసము






మరియు విషంను గూర్చి హదీస్‌ను క్షుణ్ణముగా పరిశీలించినచో తెలియున దేమనగా విషం కల్పిన మాంసమును నోటితో నమిలారు కాని మింగలేదు. కాని కొన్ని కథనాలలో మాత్రం నమిలి మింగినట్లు గలదు. అయినా కూడ హుజూర్ (స) జీవన విధానం మనకు వారు విష ప్రభావం వలన మృతి చెందలేరని ఎంతో స్పష్టముగా తెల్పుతుంది. కాని ఆ విషం వలన జీర్ణశయానికి మరియు ఊపిరితిత్తులకు కల్గిన నష్టం వలన అనారోగ్యములో బాధ కల్గి ఉ ండవచ్చును. ఇది ప్రకృతి ధర్మం. కొన్ని సార్లు హుజూర్ (స) ఏదేని పదార్థమును భుజించుటకు నోటిలో వేసుకోగా గొంతులోగాని లేదా కొండనాలుకకు గాని పొక్కులు వచ్చినట్లు అనిపించేది. అహాదీస్‌లలో పూర్తి వివరాలు తెలుపబడ్డాయి. ఆ మాంసములో విషం కల్పిన విషయం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యకూడ తెలుసిపోయిందని, అందుకే హుజూర్ (స) తమ అనుచరులను ఆ మాంసంను తినకూడదని ఆదేశించినట్లు ఆహాదీస్‌లో పేర్కొనబడినది. అంతేగాకా విషం కల్పిన మహిళ పిలిపించి నీవు ఎందుకు విషం కలిపావని ప్రశ్నించగా ఆ మహిళ ఒకవేళ మీరు నిజముగా దేవుని ప్రవక్త అయినచో దేవుడు మిమ్ము కాపాడును. లేనిచో మీ నుండి మాకు ముక్తి కల్గునని సమాధానమిచ్చినది. యూదులు ఆ మహిళను చూసిన తరువాత హుజూర్ (స) క్షేమముగా ఉన్నారని ప్రకటించుకోసాగిరి. ఒక వైపు ఆ యూద మహిళ ఎంతటి భయంకర విషాన్ని ప్రయోగించినదనగా దానిని భుజించిన తరువాత కూడ హుజూర్ (స) సురక్షితముగా ఉండిరి. హుజూర్ (స) క్షేమముగా ఉండడం వలన ఆ మహిళ ఇస్లాంను స్వీకరించింది అని మరి కొన్ని కథనాలలో గలదు. ఏది ఏమైనప్పటికి ఆ యూదులే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ విషం వలన మృతి చెందలేదని సాక్ష్యమిస్తున్నారు. అంతేగాకా ఆ ఘటనను ఒక మహాత్యముగా పేర్కొనడం జరిగుతుంది. అందుకే ఆ విష ప్రభావం వలనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారని వాదనలు చేయడం సరికాదు. మిగితా విషయాలను రాబోవు జుమా ప్రసంగంలో ప్రస్తావించెదను.

ఇప్పుడు నేను ఇద్దరు మృతుల వివరాలను తెల్పుచూ వారి పరోక్ష జనాజ నమాజ్‌ను జుమా నమాజ్‌ల తరువాత చదువించెదను. ఇన్నా అల్లాహ్. వారిలో మొదటి వారు గౌ॥ నసీర్ అహ్మద్ గారు. వీరు రాజ్‌పూర్‌కు చెందిన అలీ ముహమ్మద్ గారి కుమారులు. నవంబర్ 21, 2019న 63 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. క్రీ॥శే॥ గారి వంశంలో అహ్మదియ్యత్ వారి ముత్తాత గారైన ముహమ్మద్ దీన్ గారి ద్వారా వ్యాపించింది. వీరి ముత్తాత ముహమ్మద్ దీన్ గారు ఫిరోజ్‌పూర్ జిల్లా, జీరా తాలుకాలోని మల్సియాం గ్రామానికి చెందినవారు. వారు తమ సోదరుడు ఇలాహి భక్ష్‌గారితో కలసి 1907లో ఒక ఉత్తరము ద్వారా బైఅత్ చేశారు. ఆ తరువాత 1908వ సంవత్సరములో నిర్వహించబడిన జల్సా సాలానాలో పాల్గొని హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహు తాలా అనుహు హస్తాలపై బైఅత్ చేయు భాగ్యమును పొందారు. నసీర్ అహ్మద్‌గారు రాజన్ పూర్‌లో జిల్లా నాయబ్ అమీర్‌గా, నాయిబ్ జయిమ్ అన్సారుల్లాహ్, సదర్ జమాఅత్‌గా కూడ బాధ్యతలు నిర్వహించు భాగ్యమును పొందారు. క్రమం తప్పకుండా 5 పూటల నమాజ్‌ను సామూహికముగా సల్పేవారు. చాలా శ్రద్ధను కనబర్చేవారు. ఉమ్మడి కుటుంబంలో ఉండేవారు. ఇంట్లో ఉ న్నటు వంటి సోదరులు వారి కుమారులు, కుమార్తేలకు నమాజ్ వేళలను పదే పదే గుర్తుచేస్తూ నమాజ్‌లు సల్పుటకు ప్రోత్సహించేవారు. ఫజర్ నమాజ్ సమయంలో భవనం మొత్తం తిరిగి అందరిని మేల్కొల్పేవారు. స్వయముగా క్రమం తప్పకుండా పవిత్ర ఖుర్ఆన్ పారయణం చేసేవారు. ఇతరులతో, తమ బంధువులతో, పిల్లలతో కూడ క్రమం తప్పకుండా పవిత్ర ఖుర్ఆన్ పారయణం చేయించేవారు. అలసత్వాన్ని దూరం చేయించేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకాలను స్వయముగా వారు చదువేవారు, తమ కుటుంబ సభ్యులతో కూడ చదువించేవారు. అదే విధముగా ఎం.టీ.ఏ ద్వారా క్రమం తప్పకుండా తమ కుటుంబ సభ్యులతో కలసి జుమా ప్రసంగాలను వినేవారు. వారి భవనంలో ఉన్నవారు విన్నారా లేదా? అని కూడ అడిగి తెలుసుకునేవారు. తీవ్ర వ్యతిరేకతలు ఉన్నప్పటికి జమాఅత్ ప్రచారం చేయుటలో ఎన్నడు అలసత్వం వహించలేదు. ఒకవేళ కుటుంబ సభ్యులు పరిస్థితులు బాగా లేవు కొంచం జాగ్రతగా వ్యవహరించండి అని సలహా ఇచ్చినచో అల్లాహ్ పంపిన సందేశమును ఇతరులకు చేర్చకుండా నేనె అల్లాహ్‌కు ఏ విధముగా నా ముఖమును చూపగలనని సమాధానమిచ్చేవారు. వీరు వసీయ్యత్ చేశారు. కుటుంబ సభ్యులలో భార్యతోపాటు ఒక కుమార్తే, ముగ్గురు కుమారులు గలరు. వీరి కుమారుడు ఒకరు ఖాలిద్ అహ్మద్ గారు మురబ్బి సిల్‌సిలాగా పని చేయుచున్నారు. ప్రస్తుతం పశ్చిమ ఆఫ్రికాలోని మాలిలో సేవలందిస్తున్నారు. వారు అక్కడ ఉండడం వలన జనాజలో పాల్గొనలేక పోయారు. అల్లాహ్ తాలా వీరి స్థానం పెంచుగాకా!, వీరి పట్ల కరుణతో మెలుగును గాకా!, వీరి కుటుంబ సభ్యులకు, సంతానానికి వీరి అడుగుజాడలలో నడుస్తూ సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్పించుగాకా!.

రెండవ జనాజ అతాఉల్ కరీం ముబష్షిర్ గారిది. వీరి తండ్రి గారి పేరు మియాం అల్లాహ్ దత్తగారు. షేఖూపూర జిల్లా, కిర్తూ గ్రామానికి చెందిన వారు, ప్రస్తుతం వీరు కెనడాలో ఉంటున్నారు. వీరు నవంబర్ 13వ తేదిన 75 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరి కుటుంబములో అహ్మదియ్యత్ వీరి తండ్రిగారైన అల్లాహ్ దత్తా గారి ద్వారా వ్యాపించింది. వీరు 1934వ సంవత్సరములో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) హస్తాలపై బైఅత్ చేశారు. వీరు అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత జీవితమంతయు జీవిత సమర్పితుని వలే జీవించారు. ఎల్లప్పుడు ప్రచారం చేసేవారు. అనేక కుటుంబాలను అహ్మదియ్యత్‌లో చేర్చారు, జీవితమంతయు అంకితభావంతోనే గడిపారు. వీరు పాకిస్తాన్‌లో ఉన్నంత కాలం అనేక జమాఅత్ పదవులను చేపట్టారు. తరువాత 2007లో కెనడాలో నివాసాన్ని ఏర్పర్చుకొనిరి. అక్కడి జమాఅత్‌లో కూడ సెక్రటరి ఇషాఅత్‌గా సేవలందించారు. వీరికి ఊపిరితిత్తుల వ్యాధి గలదు. శాశ్వతముగా వారికి ఆక్సిజన్‌పైనే ఉంచేవారు. వారి ఆరోగ్యం బాగుగా ఉన్నంత కాలం వీలు చైర్‌లో క్రమం తప్పకుండా నమాజ్ సల్పుటకు వచ్చేవారు. ఎంతో ధైర్యముగా అనారోగ్యాన్ని ఎదురుకున్నారు. ఏనాడు ఏ విధమైన చింతన చెందలేదు. జమాఅత్ వ్యవస్థపట్ల, ఖిలాఫత్ వ్యవస్థ పట్ల చాలా వినమ్రతను ప్రదర్శించేవారు. ఎంతో అభిమానించేవారు. చాలా జ్ఞాపకశక్తి గలవారు, సలహాలు ఇచ్చేవారు. స్వచ్ఛమైన మనస్సు గలవారు, ఖచ్చితముగా మాట్లాడేవారు. వారి కుటుంబ సభ్యులలో అందరు తమతో చాలా గాఢమైన సాన్నిహిత్యం గలదని తెల్పేవారు. ప్రతి ఒక్కరికి ప్రయోజనకరంగా ఉండేవారు. ఏనాడు కూడ ఎవరి పట్ల ఎలాంటి పిర్యాదులు చేయలేదు. ప్రతి ఒక్కరితో స్నేహ పూర్వక సంబంధాలు ఉండేవి. వీరు కూడ వసియ్యత్ చేశారు. వీరి జ్ఞాపకార్థం భార్యతో పాటు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తేలు గలరు. వీరి కుమారులు ఒకరు అతావుల్ మన్నాను తాహిర్ గారు మురబ్బి సిల్‌సిలాగా పనిచేయున్నారు. ప్రస్తుతం వీరు సదర్ అంజుమన్ అహ్మదియ్య కార్యాలయంలో నాయిబ్ నాజిర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అక్కడ వారికి సేవ చేయుభాగ్యము లభిస్తుంది. వీరి మనుమడు ఒకరు కెనడాలోని జామిఅలో విద్యభ్యాసం చేయుచున్నారు. జమాఅత్ కవిగా గుర్తింపు పొందిన అబ్దుల్ కరీం ఖుద్సిగారు వీరి పెద్ద సోదరులు. అల్లాహ్ తాలా ఈ క్రీ॥శే॥ లపట్ల కూడ కరుణాభరితముగా వ్యవహరించునుగాకా!, వీరి స్థాయిని పెంచునుగాకా!, వీరి కుటుంబసభ్యులకు సంతానానికి వారి అడుగుజాడలో నడుచూ భాగ్యమును కల్పించుగాకా!.

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

# జుమా ప్రసంగము

నేడు నేను ప్రస్తావించనున్న బద్రి అనుచరులలో మొదటి అనుచరుని పేరు హజ్రత్ హిలాల్ (రజ). వీరి పూర్తి పేరు హజ్రత్ హిలాల్ బిన్ ఉమయ్యహ్ వాఖ్ఫి (రజి). వీరు అన్సార్‌కు చెందిన ఔస్ తెగలోని బనూ వాఖిఫ్ కుటుంబానికి చెందినవారు. వీరి తండ్రి గారి పేరు ఉమయ్య బిన్ ఆమిర్, తల్లి పేరు ఉనీసా బిన్త్ హిదమ్. హజ్రత్ కుల్సుమ్ బిన్ హిదమ్ గారి సోదరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు ప్రస్థానం చేసిన సమయంలో ఖుబాలో బస చేసిన గృహము ఈ హజ్రత్ కుల్సుమ్ బిన్ హిదమ్ గారిదే.

హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ మనుమడు అబ్దుర్రహ్మాన్ తన తండ్రి అబ్దుల్లాహ్ బిన్ కాబ్ ద్వారా హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ ఇట్లు తెలిపిరని ఉల్లేఖించిరి. హజ్రత్ కాఅబ్ (రజి) అంధుడు కాగా వారిని వారి మనుమడు వారిని పట్టుకొని తీసుకెళ్ళవారు. కాఅబ్ బిన్ మాలిక్ ఈ ఘటనను తెల్పుచుండగా నేను విన్నాను అని ఆ మనుమడు తెలిపెను. హజ్రత్ కాఅబ్‌ను గూర్చి చాలా పెద్ద కథనము గలదు. ప్రస్తావించబడుచున్న అనుచరుడు హజ్రత్ హిలాల్ బిన్ ఉమయ్య ప్రస్తానం ఈ కథనము మధ్యలో వచ్చును. కావున ఈ కథనమును ప్రస్తావించడం జరుగుతుంది.

నాతో మరో ఇద్దరు వ్యక్తులు ఉన్నారని తెలియగానే , వీరిద్దరు నిజానికి సత్యవంతులు. బదర్ యుద్ధములో కూడ పాల్గొన్నారు. కావున నేను కూడ వారితో పాటే కలిసిపోతాను. ఎలాంటి తప్పుడు కారణాలను నేను చూపను అని నిశ్చయించుకొంటిని. మరల ఇట్లనిరి. నేను అక్కడి నుండి వెళ్ళిపోయాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాతో మాట్లాడకూడదని ముసల్మానులకు ఆదేశించిరి. అనగా ఒక విధముగా వెలివేయడం జరిగింది. ప్రజలు మాకు తెలియనట్లే మాతో దూరముండ సాగిరి. వారి నడవడికను చూసినప్పుడు ఈ భూమి కూడ మాపై మోపబడిందని భావించసాగితిమి. ఈ మదీనా నగరం, అందులోని వీధులు, అన్ని మాపైనే మోయబడినట్లు భారంగా ఉంది. ఎందుకనగా ప్రజలు మా నుండి దూరముండ సాగిరి.

50 రాత్రులలోని 40 రాత్రులు గడిచిన తరువాత నువ్వు నీ భార్యతో దూరముగా ఉండమని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి రాయబారి ఒకరు నాకు సందేశము ఇచ్చిరి. ఆమెకు విడాకులు ఇవ్వవలెనా? అని నేనడిగితిని ఆమె నుండి దూరముండము, ఆమెను తాకకుము అని మాత్రమే అతడు సమాధాన మిచ్చెను.

తబూక్ యుద్ధమునకు గల కారణమేమనగా సీరియా వ్యాపార (నబ్‌తీ) తెగ ప్రజలు తైలం వ్యాపారము కొరకు మదీనాలో పర్యటించేవారు. ఖైసరె రోమ్ ఒక సైన్యము ఖైసర్‌తో కలిసి సీరియా దేశములో ప్రోగు అగుచున్నదని వారి ద్వారా నబి కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసినది.

హజ్రత్ ఉస్మాన్ (రజి) కూడ ఒంటెలను, గుర్రాలను, కొంత నగదును సమర్పించిరి. ఆ త్యాగాల వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మిద్దేపై నిలబడి ఈ త్యాగము తరువాత హజ్రత్ ఉస్మాన్ (రజి) మరే త్యాగము చేయలేదని ఎప్పుడు ప్రశ్నించబడరు. మరొక కథనము ప్రకారం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేటి తరువాత హజ్రత్ ఉస్మాన్ ఏ పని చేసినను దానికి నష్టం కలుగదు. ఈ మాటను వారు (స) రెండు సార్లు పలికిరి.

ప్రస్తుతం వఖ్ఫె నౌ విభాగము తరఫున ఒక ప్రకటన కూడ ఉన్నది. వారొక వఖ్ఫెనౌ వెబ్ సైట్ waqfenauintl.org పేరున సిద్ధము చేసిరి. అది ఇన్షా అల్లాహ్ నేడు ప్రారంభించబడును.

సయ్యిద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 06 డిసంబర్ 2019 ( 06 ఫతహ్ 1398 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ . اَلرَّحْمٰنِ الرَّحِيمِ . مٰلِكِ يَوْمِ الدِّينِ .

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ . اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ .

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ .

నేడు నేను ప్రస్తావించనున్న బద్రి అనుచరులలో మొదటి అనుచరుని పేరు హజ్రత్ హిలాల్ (రజ). వీరి పూర్తి పేరు హజ్రత్ హిలాల్ బిన్ ఉమయ్యహ్ వాఖ్ఫి (రజి). వీరు అన్సార్‌కు చెందిన ఔస్ తెగలోని బనూ వాఖిఫ్ కుటుంబానికి చెందినవారు. వీరి తండ్రి గారి పేరు ఉమయ్య బిన్ ఆమిర్, తల్లి పేరు ఉనీసా బిన్త్ హిదమ్. హజ్రత్ కుల్సుమ్ బిన్ హిదమ్ గారి సోదరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు ప్రస్థానం చేసిన సమయంలో ఖుబాలో బస చేసిన గృహము ఈ హజ్రత్ కుల్సుమ్ బిన్ హిదమ్ గారిదే. (ఉసదుల్ ఘాబా ఫిమఅరుఫతు స్సహాబ, సంపుటి 5, పుట 380–381హిలాల్ బిన్ ఉమయ్య , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003).(మాఅరుఫతుస్సహాబ సంపుటి 4, పుట383, హదీస్ 2995, హిలాల్ బిన్ ఉమయ్య దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002).

హజ్రత్ హిలాల్ బిన్ ఉమయ్యహ్ రెండు వివాహాలు చేసుకున్నట్లు మనకు ఆధారాలు లభిస్తున్నాయి. ఒకరు ఫురైఅ బిన్త్ మాలిక్ బిన్ దుక్షుమే కాగా మరొకరు ములైకా బిన్త్ అబ్దుల్లాహ్, హజ్రత్ హిలాల్ (రజి) ఇరువురి భార్యలకు ఇస్లాంను స్వీకరించు భాగ్యము లభించినది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హస్తముపై బైఅత్ చేయు భాగ్యమును పొందిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 8, పుట 282,285, వమిన్ నిసాయిల్ ఖవాఖలా అల్ ఫురిఅ బిన్త్ మాలిక్, ములైక బిన్త్ అబ్దుల్లాహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హజ్రత్ హిలాల్ బిన్ ఉమయ్యహ్ ఆరంభములోనే ఇస్లాం స్వీకరించిన వారిలో ఒకరు. వారు బనూ వాఖిఫ్ యొక్క విగ్రహాలను పగల గొట్టిన వారిలో ఒకరు. మక్కా విజయం సమయంలో వారి జాతికి చెందిన పతాకం వారి చేతిలోనే గలదు. (ఉసదుల్ ఘాభా ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 5, పుట 381, హిలాల్ బిన్ ఉమయ్య దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003)

హజ్రత్ హిలాల్ బిన్ ఉమయ్య (రజి) బదర్, ఉహద్ వంటి ఇతర అన్ని యుద్ధాలలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. కాని తబూక్ యుద్ధములో పాల్గొనలేక పోయిరి. ఇబ్నే హష్షామ్ తన పుస్తకములో బద్రి అనుచరుల పేర్లను పొందుపర్చిన పట్టికలో హిలాల్ బిన్ ఉమయ్య పేరు లేదు. కాని బుఖారిలో అనగా సహి బుఖారిలో వారి పేరు బద్రి అనుచరులలో గలదు. (అల్ అసాబ ఫిత్తమీజుస్సహాబ సంపుటి 6, పుట 428, హిలాల్ బిన్ ఉమయ్య, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2005).(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 5, పుట 381, హిలాల్ బిన్ ఉమయ్య దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003). (సహి బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ తస్మియత్ మిన్ సమి మిన్ అహలే బదర్).

ఎలాంటి సముచితమైన కారణం లేకుండానే తబూక్ యుద్ధములో పాల్గొనని ముగ్గురు అనుచరులలో హజ్రత్ హిలాల్ బిన్ ఉమయ్య (రజి)

ఒకరు. రెండవ అనుచరులు కాబ్ బిన్ మాలిక్ (మూడవ అనుచరులు) మురారహ్ బిన్ రబీ. వీరి గురించి పవిత్ర ఖుర్ఆన్‌లో

وَّعَلَى الثَّلٰثَةِ الَّذِيْنَ خُلِّفُوْا ۭ حَتّٰٓي اِذَا ضَاقَتْ عَلَيْهِمُ الْاَرْضُ بِمَا رَحُبَتْ

وَضَاقَتْ عَلَيْهِمْ اَنْفُسُهُمْ وَظَنُّوْٓا اَنْ لَّا مَلْجَاَ مِنَ اللّٰهِ اِلَّآ اِلَيْهِ ۭ ثُمَّ تَابَ عَلَيْهِمْ لِيَتُوْبُوْا ۭ

اِنَّ اللّٰهَ هُوَ التَّوَّابُ الرَّحِيْمُ అను సూక్తి కూడ అవతరించినది. అనగా వెనుకకు వదలివేసిన ఆ ముగ్గురుని కూడ (అల్లాహ్ క్షమించుచు అనుగ్రహించెను.) భూమి విశాలముగా నున్నను వారి కొరకు ఇరుకుగా అయినప్పుడు వారి ప్రాణములు ఇరుకాటము ననుభవించి నప్పుడు, అల్లాహ్ తప్ప మరెక్కడా శరణము లభించదని వారు భావించి నప్పుడు, వారు క్షమాపణ కోరవలయునని వారిని మన్నించి అను గ్రహించెను. నిశ్చయముగా క్షమాగుణ ప్రపూర్ణుడే అల్లాహ్, పరమ కారుణ్యమూర్తి. (అత్తౌబహ్ :118) (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 5, పుట 381, హిలాల్ బిన్ ఉమయ్య దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

తబూక్ యుద్ధము హిజ్రి 9వ సం॥లో సంభవించినది. ఈ ముగ్గురు అనుచరులు వెనుక బడిన విషయము సహీ బుఖారిలోని ఒక కథనములో వివరంగా కూడ ప్రస్తావించబడెను.

హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ మనుమడు అబ్దుర్రహ్మాన్ తన తండ్రి అబ్దుల్లాహ్ బిన్ కాబ్ ద్వారా హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ ఇట్లు తెలిపిరని ఉల్లేఖించిరి. హజ్రత్ కాఅబ్ (రజి) అంధుడు కాగా వారిని వారి మనుమడు వారిని పట్టుకొని తీసుకెళ్ళవారు. కాఅబ్ బిన్ మాలిక్ ఈ ఘటణను తెల్పుచుండగా నేను విన్నాను అని ఆ మనుమడు తెలిపెను. హజ్రత్ కాఅబ్‌ను గూర్చి చాలా పెద్ద కథనము గలదు. ప్రస్తావించబడుచున్న అనుచరుడు హజ్రత్ హిలాల్ బిన్ ఉమయ్య ప్రస్తానం ఈ కథనము మధ్యలో వచ్చును. కావున ఈ కథనమును ప్రస్తావించడం జరుగుతుంది.

మొత్తానికి మరల వారిట్లనిరి. హజ్రత్ కాఅబ్ బిన్ మాలిక్ (రజి) ఈ ఘటణను తెల్పుచుండగా విన్నట్లు వారు తెల్పిరి. వారు వెనుక ఉన్న సందర్భమును గూర్చి అనగా తబూక్ యుద్ధంను గూర్చి. హజ్రత్ కాఅబ్ (రజి) ఇట్లనిరి. ఒక్క తబూక్ యుద్ధము తప్ప రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెళ్ళిన ఏ యుద్ధములో కూడ నేను వెనుకబడి పోలేదు. హాం బదర్ యుద్ధంలో వెనుకబడి ఉన్నప్పటికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరిని కూడ కోపగించుకోలేదు. కాని ఈ తబూక్ యుద్ధంలో వెనుక బడి ఉన్నవారిని మాత్రం హుజూర్ (స) కోపగించుకొనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖురైష్ బృందమును నిలువరించు ఉద్దేశ్యముతో బయలు దేరిరి. కాని అల్లాహ్ తఆలా ముందుగా యుద్ధం చేయాలని తెలుపకుండానే వారిని శత్రువుతో ఎదురింప జేసెను. బదర్ యుద్ధమును గూర్చి తెలుపుచుండిరి. బదర్‌లో కూడ వీరు పాల్గొనలేదు. అయినా కూడ ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరిని కోపగించుకోలేదు. మొత్తానికి మరల వారిట్లనిరి. మేము అక్బాలో ఇస్లాంపై స్థిరముగా ఉంటామని, పటిష్ట వాగ్దానము, ప్రమాణం చేసినప్పుడు నేను అక్కడ ఉన్నాను. ఆ రాత్రికి బదులుగా బదర్‌లో పాల్గొనాలని నేను కోరుకోవడం లేదు. వాస్తవానికి అక్బా కంటే బదర్‌లో పాల్గొన్నవారికే ఎక్కువ గుర్తింపు చేకూరింది. కాని ఇప్పుడు నా పరిస్థితి ఎంతో ఆనందము, ఎన్నో వసతులతో కూడి యుండెను. అయినను నేను తబూక్ యుద్ధములో పాల్గొనలేక పోతిని. అల్లాహ్ ప్రామాణం! ఇంతకు ముందెన్నడు నా దగ్గర సవారి చేయుటకు ఒంటెలు ఉండేవి కావు. కాని ఈ సమయంలోనే నా వద్ద రెండు ఒంటెలు ఉన్నాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ యుద్ధానికి వెళ్ళుటకు బయలు దేరినా కూడ ఆ విషయమును గోప్యముగా ఉంచుతూ మరోవైపు వెళ్ళుచున్నట్లుగా సంకేతాలు ఇచ్చేవారు. సాధారణముగా యుద్ధ పరిస్థితుల రీత్య ఏ ప్రాంతానికి వెళ్ళుచున్నాము అనే విషయాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గోప్యముగా ఉంచేవారు. పైగా చాలా దూరం ప్రయాణం చేయించేవారు, మార్గాలను కూడ మార్చేవారు. మొత్తానికి వారిట్లనిరి. తీవ్ర వేసవి కాలములో నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్ధము కొరకు బయలుదేరిరి. సుదూర ప్రయాణము, నిర్మానుష్యమైన వనములో సంఖ్యలో అధికమైన శత్రువుతో వారు పోరాడవలసి యుండెను. అన్ని విధాల దాడులకు సన్నాహాలు చేసుకోవాలని వారి పరిస్థితిని ముస్లిములకు హుజూర్ (స) స్పష్టముగా తెలియజేసిరి. ఈ యుద్ధ విషయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విషయమును కూడ గోప్యతగా ఉంచలేదు. ఫలాన ప్రాంతానికి వెళ్ళాలి. ఫలాన శత్రువుతో పోరాడాలి. కావున సరైన విధానములో ఏర్పాట్లు చేసుకోవాలని ముందే చెప్పారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కడ యుద్ధం చేయదల్చుకున్నారో కూడ ముందే తెలిపారు. అనేక మంది ముసల్మానులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో యుద్ధానికి బయలు దేరుటకు సిద్ధమవుచుండిరి. హజ్రత్ కాఅబ్ (రజి) ఇట్లనిరి. ఏ ఒక్కరుకూడ ఆ యుద్ధంలో పాల్గొనకుండా ఉండ కూడదని భావించుచుండిరి. కాని కాఅబ్ మాత్రం వెనుకబడిన వారిని గూర్చి అల్లాహ్ తాలా ఏదేని సూక్తిని అవతరింపజేయనంత వరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వారిని గూర్చి తెలియదని భావించెను. కాయలు కాసి పండ్లుగా మారుతున్న తరుణంలో అనగా వసంత ఋతువులో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి యుద్ధానికి బయలు దేరినారు. అనగా వేసవి కాలంకూడ తీవ్ర స్థాయికి చేరుకోబోతుంది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు ముస్లిములు కూడ ప్రయాణానికి ఏర్పాట్లు చేసుకోవడం మొదలు పెట్టిరి. ప్రయాణము కొరకు సన్నాహాలు చేసుకోవాలని ఉదయము పూట నేను కూడ వారితో బయలు దేరేవాడిని కాని ఏమి చేసుకోకుండానే తిరిగి వచ్చేసెవాడిని. సంకల్పంతో వెళ్ళేవాడిని కాని సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేసరికి ఎలాంటి తయారి చేసుకోకుండానే వచ్చేవాడిని. నేను తయారు చేసుకోగలనని మనస్సులో భావించేవాడిని. అన్ని వనరులు నా వద్ద ఉన్నందున నేను త్వరగా సిద్ధము కావచ్చునని భావించే వాడిని. ఇదే ఆలోచన నన్ను వెనుకబడేసెను. తుదకు ప్రజలు సన్నద్ధమైనందున ఒకరోజు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉదయము పయనమైరి. వారితో పాటు ముస్లిములు కూడ బయలు దేరిరి. కాని ప్రయాణము కొరకు నేనెలాంటి సన్నాహాలు చేసుకోలేదు. వారు బయలుదేరిన ఒకట్రెండు రోజుల తర్వాత నేను సిద్ధమై వారి వద్దకు చేరుకోగలనని నేను భావించితిని. ఎందుకనగా ప్రయాణానికి కావలసిన అన్ని రకాల సౌకర్యాలు, ఏర్పాట్లు నా వద్ద గలవు. మొత్తానికి మరల వారిట్లనిరి. వారు బయలు దేరినా రెండవ రోజున నేను ఏర్పాట్లు చేసుకోవడానికి ప్రయత్నించాను. కాని మరల తిరిగి వచ్చాను. ఎలాంటి తయారీ చేసుకోలేక పోయాను. అలాగే నేను మరుసటి రోజు కూడ వెళ్ళాను కాని ఎలాంటి తయారి లేకుండానే తిరిగి వచ్చాను. నేను ఇలా ప్రయత్నిస్తూనే ఉన్నాను. ఒకవైపు సైన్యం చాలా వేగంగా ముందుకు వెళ్ళుచూ చాలా దూరం వెళ్ళిపోయింది. నేను కూడ వెళ్ళాలని, వారితో కలవాలని, చాలా కోరికను పెంచుకున్నాను. కాని నాకు ఆ శక్తి లేకుండా పోయింది. కావున నేను వారిలో చేరుకోలేక పోయాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధానికి వెళ్ళిన తరువాత నేను ఎప్పుడు ప్రజలలోకి వెళ్ళి తిరిగి వచ్చిన నాకు బాధగానే ఉండేది. ఎందుకనగా నేను వెళ్ళకపోవడం వలన మదీనాలో ఉన్నవారు నన్ను ఒక దాంబికున్ని చూసినట్లు ద్వేషముగా చూడసాగిరి. అనగా నేను మదీనాలోని వీధులలో తిరుగుచున్నప్పుడు బలహీనులు మరియు దాంబికులనే ప్రచారం ఉన్నవారు లేదా అల్లాహ్ తాలా అంగవైకల్యము కల్గించినవారు మాత్రమే కనిపించేవారు. మొత్తానికి ఇలా నేను సన్నద్ధము కాక వుండిపోతిని. కాని సైన్యము వేగంగా ప్రయాణిస్తు చాలా ముందుకు వెళ్ళి పోయెను. తబూక్ చేరుకోక ముందు వరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను గుర్తు చేయలేదు. కాని తబూక్‌లో అనుచరుల మధ్య కూర్చొని ఉండగా కాబ్ ఏడి? అని వారు సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. బనూ సల్మాలోని ఒక వ్యక్తి ఓ రసూలుల్లాహ్ అతనిని ధనము, గర్వము ఆపివేసెనని అనెను. హజ్రత్ మఆజ్ బిన్ జబల్ ఇది విని ఇట్లనిరి. ఓరసూలుల్లాహ్ అతని గురించి మాకు మంచి అనుభవమే ఉన్నది. అతనిలో గర్వము, అహంకారము, దాంబికము లేదు. ఇది విని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మౌనము వహించిరి.

హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్ధం నుండి తిరిగి వస్తున్నట్లు నాకు తెలిసినది. అప్పుడు

నేను ఆందోళనకు గురై వారి ఆగ్రహముతో తప్పించుకొనుటకు నేను అసత్య మాటలు ఆలోచించసాగితిని. ఏదేని కారణాన్ని చూపించాలని ఆలోచించితిని. ఈ విషయంపై నేను నా కుటుంబ సభ్యులందరిని సలహా కోరాను. ఏ కారణంను చూపెదవు అని ప్రజలు కూడ ప్రశ్నించసాగిరి. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేరుకున్నారనే విషయం తెలియగానే నాలో ఉన్నటు వంటి అసత్య ఆలోచనలన్ని నా మనసు నుండి దూరమైనవి. ఆలోచించిన కారణాలు, కథనాలు అన్ని దూరమైనాయి. అబద్ధము చెప్పి నేను వారి ఆగ్రహము నుండి తప్పించుకోలేనని తెలుసుకొంటిని. కావున నేను అన్ని విషయములు సత్యమే పలుకుటకు సిద్ధమైతిని. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా చేరుకున్నారు. హుజూర్ (స) ఏదేని ప్రయాణం చేసినచో ముందుగా మస్జిద్‌లోకి ప్రవేశించేవారు. ఆ తరువాత రెండు రకాతుల నమాజ్ సల్పుదురు. ఆపై ప్రజలతో భేటి అగుటకు కూర్చొనేవారు. అలా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కూర్చోగానే వెనుకబడిపోయిన వారందరు వచ్చి వివిధ సాకులు తెలిపిరి. ప్రతి ఒక్కరు యుద్ధంలో పాల్గొనపోవడానికి గల కారణాలను ఒక్కొక్కరుగా దేవునిపై ప్రమాణాలు చేస్తూ తెలిపారు. వారందరు బహుశా 80కి పైగా ఉండవచ్చునని అంచనా. వీరందరు తప్పుడు కారణాలు చూపుతూ ప్రమాణాలు చేయసాగిరి. వారందరు తమ తమ కారణాలు చెప్పిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి బాహ్య సాకులను విని వారితో మరల బైఅత్ తీసుకొనిరి. వారి కొరకు పశ్చత్తాపము చేసిరి. వారి అంతర్గతమును అల్లాహ్‌కే వదిలి వేసిరి. హుజూర్ (స) ఇట్లనిరి. మీరు చెప్పిన వాటిని నేను నమ్మినాను. అల్లాహ్ తాలా మీమ్ములను క్షేమించుగాకా! మిగితా మీ వ్యవహారాలన్ని అల్లాహ్‌యే చూసుకొనును. అనంతరం హజ్రత్ కాఅబ్ బిన్ మాలిక్ ఇట్లనిరి. నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొంటిని. నేను సలాం చేయగా వారు బదులిచ్చి ఆగ్రహముతో వున్న వ్యక్తి నవ్వినట్లు నవ్విరి. ముందుకు రమ్మని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. నేను ముందుకు వెళ్ళి వారి సమీపములో కూర్చొంటిని. ఎందుకు నువ్వు రాలేదు?, మాతో ఎందుకు ప్రయాణం చేయలేదు?. నువ్వు సవారి కొరకు పశువు కొనలేదా? అని వారు నన్ను అగిడిరి. నేనిట్లంటిని. అల్లాహ్ ప్రమాణముగా! మీరు కాక మరొక వ్యక్తి ముందు నేనున్నచో అసత్యము చెప్పి అతని ఆగ్రహముతో నేను తప్పక తప్పించుకొనే వాడిని. ఎందుకనగా నాకు కూడ కారణాలు చెప్పగల సామర్థ్యం గలదు. నాకు మంచి మంచి కారణాలు చెప్పడం వచ్చును. కాని అల్లాహ్ ప్రమాణముగా! నేడు నేను ఏదో ఒక అబద్ధము చెప్పి మీ ఆగ్రహము నుండి తప్పించుకున్నను త్వరలోనే అల్లాహ్ తఆలా మీకు నాపై ఆగ్రహము కల్పించునని నేను నమ్ముతాను. కావున నేను సత్యమే పలుకుతాను, తద్వారా మీరు నాపై కోపగించుకొన్నను అల్లాహ్ తఆలా నన్ను క్షమించునని నేను నమ్ముతున్నాను. అనంతరము హజ్రత్ కాబ్ ఇట్లు వేడుకొనిరి. అల్లాహ్ ప్రమాణముగా నాకెలాంటి ఇబ్బంది లేకుండెను. నేను మీతో వెనుకబడి పోయిన పరిస్థితులలోనే నా వద్ద గతంలో ఎన్నడు లేనంత సిరిసంపదలు, ఐశ్వర్యాలు ఉండెను. ఇది విని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇతడు సత్యము చెప్పెనని అనిరి. అల్లాహ్ తఆలా నీ గురించి నిర్ణయము తెలిపేంత వరకు నువ్వు వేచి చూడము, కావున నీవు నా ముందు నుండి లేచి వెళ్ళిపొమ్ము అని ఆదేశించిరి. కావున నేను అక్కడి నుండి వెళ్ళిపోతిని. బనూ సల్మా లోని కొందరు నా వెనుక వచ్చి నాతో ఇట్లన సాగిరి. అల్లాహ్ ప్రమాణం! గతంలో ఎన్నడు నిన్ను ఈ స్థితిలో మేము చూడలేదు. చివరికి నువ్వు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందట ఏదో ఒక సాకు కూడ చెప్పలేక పోతివి. వాస్తవానికి వెనుకబడిన వారందరు సుమారుగా 80 మందికి పైగా ఉన్నారు. వారందరు ఏదో ఒక సాకు చెప్పి బయటపడ్డారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ కొరకు పశ్చత్తాపము చేయుటయే నీ పాప క్షమాపణకు సరిపోయేది. హజ్రత్ కాఅబ్ (రజి) మరల ఇట్లనిరి. వీరు నన్ను ఎంతగా సిగ్గుపడువానిగా చేసిరనగా, నేను వెంటనే తిరిగి హుజూర్ (స) వద్దకు వెళ్ళి నన్ను నేను కాపాడుకొనుటకు ఏదైన కారణంను చెప్పాలని భావించాను. అనగా మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళి నేను ముందు తెల్పినది తప్పు, అని చెప్పి ఏదేని కారణం చెప్పాలని భావించాను. మరల నేను నన్ను ఉద్రేక పరుచేవారిని, నాకు తప్పుడు సలహాలు ఇచ్చేవారిని నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందట నా వలె ఒప్పుకున్నవారు మరెవరైనా వున్నారా అని నేను వారినడిగితిని. వారిట్లనిరి అవును ఇంకో ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. నీకు లభించిన సమాధనామే వారికి లభించినది. వారెవరని నేనంటిని. వారిట్లనిరి ఒకరు మురార బిన్ రబీ ఉమ్రి కాగ మరొకరు హిలాల్ బిన్ ఉమయ్య వాఖిఫి. హజ్రత్ కాబ్ ఇట్లనిరి. బదర్ యుద్ధములో పాల్గొన్న ఇద్దరు సత్యవంతుల ప్రస్తావన వారు నాతో చేసిరి. వారిద్దరిలో నా కొరకు ఆదర్శముండెను. కావున నేను వారి వద్ద నుండి వెళ్ళిపోతిని. ముస్లిములు మాతో మాట్లాడకూడదని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి.

మరల ఇట్లనిరి. నాతో మరో ఇద్దరు వ్యక్తులు ఉన్నారని తెలియగానే , వీరిద్దరు నిజానికి సత్యవంతులు. బదర్ యుద్ధములో కూడ పాల్గొన్నారు. కావున నేను కూడ వారితో పాటే కలిసిపోతాను. ఎలాంటి తప్పుడు కారణాలను నేను చూపను అని నిశ్చయించుకొంటిని. మరల ఇట్లనిరి. నేను అక్కడి నుండి వెళ్ళిపోయాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాతో మాట్లాడకూడదని ముసల్మానులకు ఆదేశించిరి. అనగా ఒక విధముగా వెలివేయడం జరిగింది. ప్రజలు మాకు తెలియనట్లే మాతో దూరముండ సాగిరి. వారి నడవడికను చూసినప్పుడు ఈ భూమి కూడ మాపై మోపబడిందని భావించసాగితిమి. ఈ మదీనా నగరం, అందులోని వీధులు, అన్ని మాపైనే మోయబడినట్లు భారంగా ఉంది. ఎందుకనగా ప్రజలు మా నుండి దూరముండ సాగిరి. మొత్తానికి మరల వారిట్లనిరి. ఆ స్థితిలోనే మాపై 50 రాత్రులు గడిచినాయి. నాతో పాటు ఉన్నటువంటి మరో ఇద్దరు మిత్రులు హజ్రత్ హిలాల్ బిన్ ఉమయ్య (రజి) మరియు హజ్రత్ మురార బిన్ రాబిఅ (రజి) ఇరువురు చేసిన తప్పుకు కుళ్ళిపోవు చుండిరి. వారు తమ గృహాలలో కూర్చొని ఏడ్వసాగిరి. హిలాల్ మొ॥వారు తమ తమ గృహాలనుండి బయటికే వెళ్ళేవారు కాదు. ఇంట్లోనే ఏడ్చేవారు. హజ్రత్ కాఅబ్ (రజి) మరల ఇట్లనిరి నేను వారి ఇరువురి కంటే యవ్వనంలో ఉన్నాను. వారి కంటే ఎక్కువ బాధను నేను భరించగల శక్తి నాకు ఉండెను. నేను బయటికి కూడ వెళ్ళేవాడిని, ముసల్మానులతో కలసి నమాజ్‌లు సల్పేవాడిని. మస్జిద్‌కు కూడ వచ్చేవాడిని, వీధులలో కూడ తిరిగేవాడిని. కాని నాతో ఎవరు కూడ మాట్లాడేవారు కాదు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో కూడ కూర్చునేవాడిని. మస్జిద్‌లో సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు వాటిలో కూడ పాల్గొనుటకు వెళ్ళేవాడిని. హుజూర్ (స) నమాజ్ చదువించి కూర్చున్న సమయంలో వారికి నేను సలాంలు కూడ చెప్పేవాడిని. ఆపై నా సలాంకు జవాబు పేదాల కదలికతో ఇచ్చేవారా? లేదా? అని కూడ చూసేవాడిని. హుజూర్ (స) సమీపంలో నిలబడి నమాజ్ చదువేవాడిని. దొంగచాటుగా హుజూర్ (స)ను చూసేవాడిని. నేను నమాజ్ సల్పుచున్న సమయంలో హుజూర్ (స) నా వైపు చూసేవారు. నేను హుజూర్ (స) వైపు చూసినప్పుడు వారు తమ ముఖమును నా నుండి త్రిప్పుకునేవారు. ప్రజలు నాతో ఈవిధముగా చాలా రోజులుగా వ్యవహరించడం ను చూసి నేను హజ్రత్ అబూఖతాదాహ్ (రజి) తోట గోడ దూకి అందులోకి ప్రవేశించాను. వీరు నా పిన్నాన్న కుమారులు. వీరు నాకు అందరికన్న ఎక్కువ ప్రియమైనవారు. నేను వారికి అస్సలాము అలైకుం అని తెలిపాను. అల్లాహ్ ప్రమాణం! వారు నా సలాంకు జవాబు కూడ ఇవ్వలేదు. అందుకు నేనిట్లు అన్నాను. ఓ అబూ ఖతాదాహ్! నేను నిన్ను అల్లాహ్ సాక్షిగా ప్రశ్నిస్తున్నాను. నేను అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల అభిమానంను కల్గి ఉన్నాని నీకు తెలియదా?. అయినా కూడ వారు మౌనంను వహించిరి. మరల నేను వారికి ప్రమాణా పూర్తిగా అడిగినప్పుడు మరల వారు మౌనంగానే ఉన్నారు. మరల నేను మూడవ సారి అడుగగా వారు ఇట్లనిరి. నీవు వారి పట్ల అభిమానంను కల్గి యున్నావా? లేదా? అనే విషయంను అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకే తెలియును. ఇది విని నా కన్నులలో నుండి కన్నీరు కారసాగెను. నేను అక్కడి నుండి గోడ దూకి తిరిగి వెళ్ళిపోయాను. మరల హజ్రత్ కాఅబ్ (రజి) ఇట్లనిరి. నేను మదీనాలోని వీధి గుండా వెళ్ళ చుండగా సిరియాకు చెందిన నబ్తిలు మదీనాకు వచ్చి ధాన్యంను

విక్రయించి వెళ్ళేవారు. వారిలో నుండి ఒకరు కాఅబ్ బిన్ మాలిక్ ఎక్కడ ఉన్నాడో ఎవరైనా చెప్పగలరా? అని ప్రశ్నించసాగెను. అది విని ప్రజలు సంజ్ఞలతో నా వైపు చూపసాగిరి. అతడు నా వద్దకు వచ్చిన తరువాత ఘస్సాన్ చక్రవర్తి పంపిన ఒక లేఖను నాకు అందించినాడు. అందులో ఈ విధముగా గలదు. అమ్మా బాఅద్! మీ మిత్రుడు మీతో కఠినముగా వ్యవహరిస్తూ మిమ్ములను ఒంటరి వాళ్ళను చేసినట్లు నాకు తెలిసింది. మిమ్ము ఆ అల్లాహ్ అవమానపడు నట్టి కుటుంబంలో జన్మింపజేయలేదు. మిమ్ములను వృధా చేయునట్టి వారిలో పుట్టించలేదు. కావున మీరు వచ్చి మాతో కలువగలరు. మేము మీ కొరకు అన్ని రకాల మర్యాదలను ఏర్పాటు చేయుదుము. మరల వారిట్లనిరి. నేను ఆ లేఖను చదువిన తరువాత ఇది కూడ నాకొక పరీక్ష సమయం అని భావించాను. నేను ఆ లేఖను బట్టివద్దకు తీసుకెళ్ళి అందులో పడవేసాను.

50 రాత్రులలోని 40 రాత్రులు గడిచిన తరువాత నువ్వు నీ భార్యతో దూరముగా ఉండమని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి రాయబారి ఒకరు నాకు సందేశము ఇచ్చిరి. ఆమెకు విడాకులు ఇవ్వవలెనా? అని నేనడిగితిని ఆమె నుండి దూరముండము, ఆమెను తాకకుము అని మాత్రమే అతడు సమాధాన మిచ్చెను. నా ఇద్దరు సోదరులకు (హజ్రత్ హిలాల్ (రజి) , హజ్రత్ మురార (రజి)లకు ) కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలాగే సమాచారమందించిరి. కావున నేను నా భార్యతో అల్లాహ్ తాలా నా విషయంలో ఏదేని ఆదేశంను జారి చేయునంత వరకు నీవు నీ పుట్టినింట్లో ఉండమని అన్నాను. మరల కాఅబ్ బిన్ మాలిక్ (రజి) ఇట్లనిరి. హిలాల్ బిన్ ఉమయ్య (రజి) భార్య హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని ఇట్లు విన్నవించుకొనిరి. ఓ రసూలుల్లాహ్! హిలాల్ బిన్ ఉమయ్య చాలా వృద్ధుడు. అతనికి పనివారు ఎవరు లేరు. ఒకవేళ నేను వారికి సేవ చేసినచో మీరు అయిష్టపడుదురా?. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పర్వాలేదు. నీవు సేవ చేయుము అని సమాధాన మిచ్చిరి. అన్నం వండుము, ఇంటి పనులు చేయుము. కాని అతడు నీ వద్దకు రాకుండా చూసుకొనుము అని తెల్పిరి. అందుకు ఆ మహిళ అల్లాహ్ ప్రమాణం! అతనిలో ఎలాంటి స్పర్శయే లేదు. అల్లాహ్ ప్రమాణం! అతడు ఆ నాటి నుండి నేటి వరకు ఏడుస్తూనే ఉన్నాడు అని సమాధానమిచ్చెను. అతడు ఏమి చేయగలడు. అతనికి శిక్షపడినప్పటి నుండి ఏకాంతంను అలవాటు చేసుకొనెను. అతనికి శిక్షపడిన నాటి నుండి కూర్చొని ఏడుస్తూనే ఉన్నాడు. హజ్రత్ కాఅబ్ (రజి) మరల ఇట్లనిరి. నా బంధువులు కూడ నీ భార్యను కూడ హజ్రత్ హిలాల్ (రజి) భార్య హిలాల్ (రజి) సేవ చేయుటకు తీసుకున్న విధముగానే అనుమతి తెచ్చుకొమ్మని చెప్పమని సలహాలు ఇవ్వసాగిరి. ఆమేకు అనుమతి లభించినందున మీకు కూడ లభించునని వారు సలహాలు ఇవ్వసాగిరి. అందుకు నేను వారితో ఇట్లన్నాను. అల్లాహ్ ప్రమాణం! ఈ విషయంలో నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఎలాంటి అనుమతిని తీసుకోను. వారు (స) ఎలాంటి సమాధానమిచ్చేదరో ఎవరికి తెలియును. హజ్రత్ హిలాల్ (రజి) వృద్ధుడు, నేను యువకుడిని. ఆ తరువాత మరల ఇట్లనిరి. మరో 10 రాత్రులు ఇలాగే గడిపితిని. ఇలా మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిన ప్రకారం ఎవరితో మాట్లాడకుండా ఏకాంతంగా 50 రోజులు గడిపాము.

50వ రాత్రి తరువాతి ఉదయము ఫజ్ర్ నమాజ్ చదువిన తరువాత నేను నా ఇంటి పైకప్పుపై అల్లాహ్ తాలా తెల్పినట్లు ఉండగా అనగా నా ప్రాణమే నన్ను భారముగా మోయిచున్నప్పుడు, భూమండలం ఇంత విశాలముగా ఉన్నప్పటికి నాకు మాత్రం కుంచించుక పోయినట్లు అయ్యేను. ఆ సమయంలోనే సలా పర్వతమెక్కి ప్రకటిస్తున్న ఒక వ్యక్తి ప్రకటనను నేను వింటిని. అతడిట్లు తెలుపుచుండెను. ఓ కాబ్ బిన్ మాలిక్! నీకు శుభవార్త! ఇది విని నేను సాష్టాంగములో పడిపోతిని. ఆపద దూరమైనదని నేను అర్థము చేసికొంటిని. ఫజ్ర్ నమాజ్ తరువాత అల్లాహ్ కరుణించి మమ్ములను క్షమించినాడని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకటించిరి. ఇది విని ప్రజలు మాకు శుభవార్త తెలుపుటకు మా వైపు వస్తుండిరి.నా ఇరువురు మిత్రులకు కూడ శుభవార్తను అందించుట కొందరు అనుచరులు వెళ్ళిరి. అనగా హజ్రత్ హిలాల్ (రజి) హజ్రత్ మురార (రజి). మరొక వ్యక్తి నావైపు గుర్రము స్వారి చేయుచూ వచ్చేను. అస్లం తెగకు చెందిన ఒక వ్యక్తి వచ్చెను. అతడు పర్వతంపైకి చేరేను. అతని పిలుపు గుర్రము వేగం కన్న ఎక్కువ వేగంగా వ్యాపించసాగింది. నేను విన్న శుభవార్తను తెలుపునట్టి వ్యక్తి నా వద్దకు రాగానే నా వద్ద ఉన్నటు వంటి రెండు వస్త్రములు తీసి అతనికి తొడిగించాను. అందుకు కారణం అతడు నాకు శుభవార్తను అందించెను. అల్లాహ్ ప్రమాణం! ఆ సమయంలో నావద్ద అవి తప్ప మరేమి లేకుండెను. ఆ సమయంలో నా వద్ద కేవలం ఆ రెండు దుస్తువులే గలవు. నేను ఆ రెండు దుస్తువులను అతనికి ఇచ్చివేసితిని. ఇతరుల నుండి స్వయముగా దుస్తువులు తీసుకొని వాటిని తొడుగుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకుంటిని. ప్రజలు తండోపతండాలుగా వచ్చి నాతో కలుస్తు పశ్చత్తాపము ఆమోదించబడినందున నాకు శుభకాంక్షలు తెలుపుచుండిరి. అల్లాహ్ మిమ్ములను కరుణించి మీ పశ్చత్తాపమును ఆమోదించినందున మీకు శుభాకాంక్షలని వారంటుండిరి. హజ్రత్ కాబ్ ఇట్లనిరి. తుదకు నేను మస్జిద్ చేరుకున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూర్చుండగా నేను చూచితిని. వారి చుట్టు ప్రజలు కూడ వుండిరి. హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ నన్ను చూచి నా వద్దకు పరుగెత్తుకుంటు వచ్చి నాతో కరచాలనము చేసి నాకు శుభాకాంక్షలు తెలిపిరి. ముహాజిర్లలో వారు గాకుండా మరెవ్వరు కూడ నాకు శుభాకాంక్షాలు తెల్పుటకు నా వద్దకు రాలేదు. తల్హా గారి ఈ శుభాకాంక్షాలను నేను ఎప్పుడు మరిచిపోను. మరల హజ్రత్ కాఅబ్ (రజజి) ఇట్లనిరి. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అస్సలాము అలైకుం చెప్పగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానము చెప్పిరి. అప్పుడు వారి ముఖము సంతోషము వలన నిగనిగలాడుచుండెను. నిన్ను నీ తల్లి జనించి నప్పటి నుండి ఇది ఒక మంచి రోజు అయినందున నీకు శుభవార్త అని వారనిరి. ఈ శుభవార్త మీ వైపునా లేక అల్లాహ్ వైపునా? అని నేను వారినడిగితిని. అల్లాహ్ వైపుననే అని వారు సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంతోషములో ఉన్నప్పుడు చంద్రుని వలె వారి ముఖము ప్రకాశించేది. తద్వారా మేము వారి ఆనందమును గుర్తు పట్టేవారము. ఓ రసూలుల్లాహ్! ఈ పశ్చత్తాపము ఆమోదించబడినందున నేను నా సర్వ ఆస్తిపాస్తులను అల్లాహ్ అతని ప్రవక్త కొరకు దానము చేస్తున్నానని తెలిపితిని. నీ ఆస్తిలోని కొంత నీ కొరకు మిగుల్చుకొనుట నీకు మంచిదని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చిరి. ఖైబర్‌లోని భాగమును నా కొరకు ఉంచుకుంటున్నానని నేను వేడుకొంటిని. నేను మరల ఇట్లంటిని. ఓ దైవ ప్రవక్త! నా సత్యము వలన అల్లాహ్ నాకు మోక్షమిచ్చెను. నా పశ్చత్తాపములో భాగముగా భవిష్యత్తులో నేను జీవించి వున్నంతవరకు సత్యమే పలుకుతాను.

మరల వారిట్లనిరి. అల్లాహ్ తాలా తన ప్రవక్తపైన ఈ దైవవాణిని అవతరింపజేసెను. అల్లాహ్ ప్రవక్తపై, ముహాజిర్లపై, అన్సార్‌లపై ప్రయాశ్చిత్తమును స్వీకరించుతూ కరుణించెను. వారు కష్టకాలంలో వారిని అనుసరించిరి. ఆ తరువాత వారిలోనే ఒక వర్గీయుల మనస్సు భ్రష్టుపట్టు పోయేది. అయినా కూడ వారి ప్రాయశ్చిత్తంను స్వీకరించెను. నిశ్చయముగా అతడు చాలా కరుణించువాడు, మన్నించువాడు.

మరల వారిట్లనిరి. దేవునిపై ప్రమాణం! అల్లాహ్ తాలా నాకు ఇస్లాంను అనుగ్రహించిన తరువాత ఇంత కంటే గొప్ప బహుమతిని ఎన్నడు ఇవ్వలేదు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో సత్యమే పలికాను. అదృష్టవశాత్తు నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అబద్దము ఆడలేదు. అబద్దము ఆడిన వారిని గూర్చి అల్లాహ్ తాలా చాలా అయిష్టమైన పదాలను ఉచ్చరించెను. అతడు ఇతరులెవరికి ఉచ్చరించి ఉండక పోవచ్చును. శుభప్రదయైన, వైభోవోపేతుడైన అల్లాహ్ ఇట్లనెను. నీవు వారి వద్దకు వెళ్ళినప్పుడు వారు అల్లాహ్‌పై ప్రమాణాలు చేయుదురు. అల్లాహ్ వాగ్దానాలను నెరవేర్చనివారితో సంతోషంగా ఉండడు. హజ్రత్ కాఅబ్ (రజి) ఇట్లనిరి. మా ముగ్గురి తీర్మాణమును వారి తీర్మాణాల తరువాత ప్రవేశపెట్టబడెను. వారి కారణాలను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వీకరించెను. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం

ముందు ప్రమాణాలు చేశారు. ఆ తరువాత వారితో హుజూర్ (స) బైఅత్ చేయించిరి. వారి క్షమాపణల కొరకు దుఆలు చేసిరి. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా తీర్మాణాలను వాయిదా వేశారు. చివరికి అల్లాహ్ తాలా ఈ విషయంలో తీర్మాణంను ఇచ్చెను. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. వఅలా సలాసతిల్లజీనా ఖుల్లిఫూ (తౌబహ్: 118)

అనగా ఇక్కడ యుద్ధంలో వెనుకబడి యుండడం కాదు. ఈ ముగ్గురు యుద్ధంలో పాల్గొనకుండా ఉండారని ఈ సూక్తి అర్థము కాదు. అల్లాహ్ తాలా ఇచ్చు తీర్మాణంలో ఈ ముగ్గురి విషయంను చివరిలో ప్రస్తావించడం జరిగింది. ఎవరైతే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎదుట ప్రమాణాలు చేశారో వారి నుండి అనగా అబద్ధము పలికిన వారి నుండి, కారణాలు తెల్పినవారి నుండి మేముగ్గురం వేరుగా ఉన్నాము. అంతేగాని ఇక్కడ వీరు యుద్ధంలో వెనుకంజలో ఉన్నారని అర్థం కాదు. మొత్తానికి మరల వారిట్లనిరి. అల్లాహ్ తాలా తన తీర్మాణంలో మా గురించి చివరిగా ప్రస్తావించాడు. ఎవరైతే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద తప్పిదాన్ని ఒప్పుకున్నారో వారి తప్పిదాలను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వీకరించిరి. (సహి బుఖారి కితాబుల్ మఘాజి, హదీస్ 4418).

హజ్రత్ హిలాల్ బిన్ ఉమయ్య (రజి) హజ్రత్ మాఅవియా (రజి) కాలంలో మృతి చెందిరి.

తబూక్ యుద్ధమును గూర్చి ఒక చిన్న నివేదిక గలదు. దానిని కూడ మీ ముందు చదువి వినిపించెదను. గతంలో కూడ ఒక సందర్భములో ప్రస్తావించాను. ఇప్పుడు కూడ సంక్షిప్తముగా మీకు తెలియజేయుదును. మదీనా నుండి వ్యాపారం కోసం వెళ్ళు ముఖ్య మార్గంలోనే తబూక్ ప్రాంతం గలదు. వాదియే ఖుర్ఆ మరియు సిరియా దేశాల మధ్యలో ఈ నగరం గలదు. దీనినే అస్హాబుల్ ఐకా అని కూడ పిలుస్తారు. ఈ నగరం వైపే హజ్రత్ షుఅబ్ అలైహిస్సలాం అవతరించిరి. హజ్రత్ షుఅయిబ్ (అ) మద్యన్ ప్రాంతీయులు. వారు (అ) మద్యన్‌తో పాటే అస్హాబే ఐకా కొరకు కూడ అవతరించబడిరి. మదీనా నుండి ఈ నగరం సుమారు 375 మైళ్ళ దూరంలో గలదు. తబూక్ యుద్ధానికి మరి కొన్ని పేర్లు కూడ గలవు. ఘజ్వతు ఉస్రా, జైసుల్ ఉస్రా, ఇబ్బంది కరమైన యుద్ధం, ఇబ్బంది కరమైన సైన్యం. ఘజ్వతుల్ ఫాజిఆ అని కూడ పిలుస్తారు. అనగా దాంబికులను అవమానపర్చునట్టి, వారిని బలాన్ని అంతం చేయునట్టి యుద్ధం. (షరా అల్లామ జర్కాని, అలల్ మవాహిబ్, అద్దినియత్ సంపుటి 4, పుట 66, తబూక్ యుద్ధం, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996).

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హుదేబియా సంధి తరువాత మొదటి ప్రచార లేఖరోమ్ చక్రవర్తి ఖైసర్‌కు వ్రాసిరి.ఆ లేఖను వ్రాసి ఆ సమయంలో బుస్రానగరానికి గల క్రైస్తవ గవర్నర్ హారిస్ బిన్ అబూ షమర్ ఘస్సానికి ఆ లేఖను పంపించిరి. అతనికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశం అందడంతో శత్రుత్వంను పెంచుకొనెను. ఆపై మదీనాపై దాడి చేయుదుమని హెచ్చరించసాగిరి. అందువలన మదీనా ప్రజలు అతడు ఏ సమయంలోనైన దాడి చేయవచ్చుననే భయాన్ని చాలా కాలం వరకు కల్గి యుండిరి. ( సీరత్ ఖాతమున్నబీయ్యీన్ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) పుట 802,) (సహి బుఖారి కితాబున్నిఖా ... హదీస్ 4913).

తబూక్ యుద్ధమునకు గల కారణమేమనగా సీరియా వ్యాపార (నబ్‌తీ) తెగ ప్రజలు తైలం వ్యాపారము కొరకు మదీనాలో పర్యటించేవారు. ఖైసరె రోమ్ ఒక సైన్యము ఖైసర్‌తో కలిసి సీరియా దేశములో ప్రోగు అగుచున్నదని వారి ద్వారా నబి కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసినది. మరొక కథనము ప్రకారం అరబ్‌లో ఉన్నటు వంటి క్రైస్తవులు ఖైసర్‌కు ఈ విధముగా వ్రాసారు. ప్రవక్తగా ప్రకటించుకున్న వ్యక్తి నాశనమైపోయాడు. (నవూజ్‌బిల్లాహ్) కావున ముసల్మానులను కరువు కాటకాలు పట్టుకున్నాయి. ఫలితముగా వారి జంతువులన్ని నాశనమైపోయాయి. ఈ విషయం ఖైసర్‌కు తెలిసినప్పుడు వివిధ తెగలకు చెందిన 40వేల యుద్ధవీరులను ఒక బలవంతమైన సైన్యాధ్యాక్షుడి అధ్వార్యంలో తయారుచేసి సిరియా దేశంలోని ఒక ప్రాంతమైన బల్‌కఅలో ఏకం చేసెను.. ఈ విషయంలో ఎలాంటి వాస్తవం లేకున్నను చివరికి యుద్ధ సన్నహాలు చేసుకోవడం మాత్రం జరిగింది. ఈ వార్త నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసినప్పుడు ప్రజలు అచేతనంగా ఉండిరి. అయినను బయలు దేరాలని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకటించిరి. సన్నాహాలు చేసుకొనుటకు వీలు కలిగేందుకు ప్రయాణించ వలసిన ప్రాంతము గురించి కూడ వారు స్పష్టము చేసిరి. (షరఅ జర్కాని, సంపుటి 4, పుట 67-68, ఘజ్వాయే తబూక్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996).(లుఘతుల్ హదీస్ సంపుటి 1, పుట 174).

ఈ యుద్ధములో అనుచరుల త్యాగాలు, దాంబికుల మోసాలు అన్ని బయట పడ్డాయి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ యుద్ధానికి సన్నహాలు మొదటు పెట్టడంతోనే మదీనాలో ఒకరకమైన చింతన మొదలైంది. శక్తి సామార్థ్యములు ఉన్న అనుచరులు వారి తుది స్థాయి వరకు త్యాగాలు చేయుటకు సిద్ధముగా ఉండిరి. ఎవరైతే ఉత్సాహంను, ఆసక్తిని కల్గియున్నారో వారి వద్ద ఎలాంటి సామాగ్రి లేకున్నను ఆ యుద్ధములో పాల్గొనుటకు కాలినడకన కూడ కొన్ని వందల మైళ్ళ దూరం నడుచుటకు సిద్ధపడుచుండిరి. సిద్ధమైయ్యారు కూడ. ఆ యుద్ధంలో పాల్గొనుటకు కొందరు సవారీలను, సామాగ్రిని హుజూర్ (స)కు సమకూర్చుకొను చుండిరి. మరి కొందరు స్వీయముగా యుద్ధానికి సిద్ధమవుచుండిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎక్కువగా సమర్పించుటకు ప్రయత్నించుచుండిరి. కొందరు తమ గృహాలలో మూల మూలను పరీక్షించుచుండిరి. ఏదేని సామాగ్రి లభించినచో యుద్ధం కొరకు అర్పించవచ్చని భావించుచుండిరి. అంత దూరం కాలి నడకన వెళ్ళుటకు కూడ అనుచరులు సిద్ధమవుచుండిరి. కొందరికి చెప్పులు కూడ లేకుండెను. ఇలాంటి వారిలో కొందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, మేము నడుచుటకు చివరికి చెప్పులు ఏర్పాట్లు చేసినను మేము సులువుగా నడుచుకుంటూ యుద్ధంలో చేరుదుమని విన్నవించుకొనిరి. అంతేగాని మాకు చెప్పులు లేవు, కావున మేము అంత దూరం నడిచి రాలేము అని ఎలాంటి కారణాలు చూపలేదు. ఆ కాలంలో వారికి చెప్పులు కూడ ఏర్పాటు చేసే పరిస్థితి లేదు. మొత్తానికి ప్రతి ఒక్కరు తమ తమ చోట తమ ప్రాణాలను కూడ అర్పించుటకు సిద్ధముగా ఉండిరి. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ (రజి) చాలా ధనమును యుద్ధం కొరకు ఇచ్చిరి. ఆపై ఆలోచించిరి. ఈ సారి నేను హజ్రత్ అబూబకర్ (రజి) కంటే ఎక్కువగా త్యాగము చేయాలని భావించి హజ్రత్ ఉమర్ (రజి) తమ అర్ధ ధనమును తీసుకవచ్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అర్పించిరి. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మీ కుటుంబ సభ్యుల కోసం ఏమి మిగిల్చినావు అని ప్రశ్నించిరి. అందుకు హజ్రత్ ఉమర్ (రజి) సగం ధనమును వదిలిపెట్టి వచ్చాను అని సమాధానమిచ్చిరి. హజ్రత్ అబూబక్ర్ (రజి) తమ పూర్తి ధనమును ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అందించిరి. ఆ సమయంలో నీ కుటుంబ సభ్యుల కోసం ఏమి వదిలి వచ్చావు అని హుజూర్ (స) హజ్రత్ అబూబకర్ (రజి)ను ప్రశ్నించగా అల్లాహ్ మరియు అతని ప్రవక్తను ఇంట్లో వదిలి వచ్చాను అని సమాధానమిచ్చిరి. హజ్రత్ ఉమర్ (రజి) ఆ సమయంలో హజ్రత్ అబూబకర్ (రజి)పై ఈర్షపడుతూ ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణం! నేను అబూబకర్‌పై ఎన్నడు ఏ విధముగా కూడ ముందు ఉండలేను. (సునన్ తిర్మిజి, కితాబుల్ మనాఖిబ్, హదీస్ 3675,)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు కూడ ఈ విషయాన్ని గూర్చి ఒక సందర్భములో ఈవిధముగా తెల్పిరి. " ఒక సమయంలో మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ధనము అవసరమున్నదని తెల్పిరి. అందుకు హజ్రత్ అబూబకర్ (రజి) తమ ఇంట్లో ఉన్న ధనమును సామాగ్రి మొత్తాన్ని తీసుకవచ్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అర్పించిరి. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంట్లో ఏమైన విడిచి వచ్చావా? అని ప్రశ్నించిరి. అందరు వారు (రజి) అల్లాహ్ మరియు అతని ప్రవక్త నామమును ఇంట్లోవారికి వదిలి పెట్టి వచ్చాను అని సమాధానమిచ్చిరి. హజ్రత్ ఉమర్ (రజి) తమ సంపదలోని సగం సంపదను తీసుకవచ్చిరి. అప్పుడు హుజూర్ (స) హజ్రత్ ఉమర్ ! ఇంట్లో ఏమి

వదిలి వచ్చావు అని ప్రశ్నించిరి. అందుకు సగం ధనమును వదిలి వచ్చాను అని సమాధానమిచ్చిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అబూబకర్ మరియు ఉమర్ మధ్యలో ఉన్నటువంటి ఈ వ్యత్యాసం వారి స్థాయిలలో కూడ ఉంది. (మల్ఫూజాత్ సంపుటి 2, పుట 95).

హజ్రత్ అబూబకర్ (రజి) తబూక్ యుద్ధం కొరకు తమ ఇంట్లో ఉన్న సంపదనంతయు హుజూర్ (స) సన్నిధిలో అర్పించిరి. దాని మూల్యం నాలుగు వేల దిర్హములు.

హజ్రత్ ఉస్మాన్ (రజి) కూడ ఒంటెలను, గుర్రాలను, కొంత నగదును సమర్పించిరి. ఆ తాగ్యాల వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మిద్దేపై నిలబడి ఈ త్యాగము తరువాత హజ్రత్ ఉస్మాన్ (రజి) మరే త్యాగము చేయలేదని ఎప్పుడు ప్రశ్నించబడరు. మరొక కథనము ప్రకారం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేటి తరువాత హజ్రత్ ఉస్మాన్ ఏ పని చేసినను దానికి నష్టం కలుగదు. ఈ మాటను వారు (స) రెండు సార్లు పలికిరి.

హజ్రత్ అబూ అఖీల్ అను ఒక అనుచరుడు ఉండేవాడు. యుద్ధం కొరకు ఇవ్వడానికి వారి వద్ద ఏమియు లేకుండెను. కావున వారు ఒక పనిని తలపెట్టిరి. అనగా రాత్రి వేళకూలి పనులు చేస్తూ వచ్చిన ఆధాయాన్ని యుద్ధం కొరకు ఇవ్వాలని నిశ్చయించుకొనిరి. కావున ఈక్రమంలో రాత్రివేళ పొలానికి నీళ్ళు పారించే పనిని ఒప్పుకొనిరి. అలా రాత్రి మొత్తం మోటలతో నీళ్ళు తోడి పొలాలకు నీళ్ళు పారించేవారు. ఫలితముగా వారికి నాలుగా లేదా ఐదు కిలోల ఖర్జూర ఫలములు కూలిగా లభించేవి. అందులో నుండి వారు సగం తమ భార్య పిల్లలకు కొరకు ఇచ్చి మిగితా సగం దైవ మార్గంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదిలో సమర్పించిరి.

ఈ సందర్భమున హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అవూఫ్ (రజి) తమ అర్థ ధనమును ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అందించిరి. దాని విలువ నాలుగు వేల నాలుగు వందల దిర్హములుండెను. హజ్రత్ ఆసిం బిన్ అది (రజి) వంద వస్క్ ఖర్జూరములు అందించినప్పుడు ఇది దర్శన నిమిత్తమని దాంబికులు ఆరోపణ చేసిరి. అప్పుడు అల్లాహ్ తఆలా ఈ సూక్తిని అవతరింప జేసెను.

اَلَّذِيْنَ يَلْمِزُوْنَ الْمُطَّوِّعِيْنَ مِنَ الْمُؤْمِنِيْنَ فِى الصَّدَقَاتِ وَالَّذِيْنَ لَا يَجِدُوْنَ اِلَّا جُهْدَهُمْ فَيَسْخَرُوْنَ مِنْهُمْ سَخِرَ اللّٰهُ مِنْهُمْ وَلَهُمْ عَذَابٌ اَلِيْمٌ

(అత్తౌబహ్: సూక్తి 79) అనగా సంతోషముతో ముందుకు వచ్చి దానములు చేయు విశ్వాసులను హేళన చేయువారు వీరే. (దాంబికులే) తమ స్వంతార్జితము తప్ప ఏ శక్తి లేని వారిని కూడ వారు పరిహసింతురు. త్యాగము చేసినను వారిని వీరు పరిహపింతురు. అల్లాహ్ వారితో వైరుధ్యము గల వారికి పరిహాస శిక్ష విధించును. వారికి దుఃఖకరమైన శిక్ష విధించబడును. (ఉసదుల్ ఘాబ ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 6, పుట 215, అబే అఖీల్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ ).

మొత్తానికి ఇది దాంబికులను గూర్చి మరియు ఆరోపణలు చేయువారిని గూర్చి ఈ సూక్తి అవతరించినది. హజ్రత్ హిలాల్ బిన్ ఉమయ్యా గురించి ప్రస్తావించ వలసిన మరికొన్ని విషయములున్నవి. అవి ఇన్షా అల్లాహ్ తఆలా తరువాత ప్రస్తావించబడును.

ప్రస్తుతం వఖ్ఫె నౌ విభాగము తరపున ఒక ప్రకటన కూడ ఉన్నది. వారొక వఖ్ఫెనౌ వెబ్ సైట్ waqfenauintl.org పేరున సిద్ధము చేసిరి. అది ఇన్షా అల్లాహ్ నేడు ప్రారంభించబడును. ఈ వెబ్‌సైట్‌లో తల్లిదండ్రులు వారికి పుట్టబోయే పిల్లలను వఖ్ఫ్ చేయుటకు వ్రాసిన లేఖలు, అందుకు సంబంధించిన సమాధానాలను ప్రత్యక్షముగా తెలుసుకొనుటకు ఇది సహకరించును. వాఖిఫీనే నౌ పిల్లల తరగతులును గూర్చి నా మార్గదర్శకాలు, సూచనలు కూడ ఇందులో లభ్యమవుతాయి. అంతేగాకా వఖ్ఫేనౌను గూర్చి ప్రసంగించిన ప్రసంగాలు, ఉపన్యాసాలు పత్రికలు అన్ని అందుబాటులో ఉంటాయి. బాలురకు "ఇస్మాయీల్" బాలికలకు "మరియం" అనే సంచికలు గలవు. అంతేగాకుండా కేరియర్ ప్లానింగ్ కమిటి నుండి కూడ వాఖ్ఫీనే నౌ పిల్లలకు సలహాలు విలువైన సూచనలు అందుతాయి. వాఖిఫీనే నౌ (జీవిత సమర్పితులు), జీవిత సమర్పితుల తల్లిదండ్రులు తప్పకుండా దీనిని సద్వినియోగం చేసుకోండి.

(16వ పేజి తరువాత)

మరో సందర్భంలో ప్రవక్త (స.అ.స) ఇలా ఉపదేశించారు:- "ఓ ప్రజలారా! సామూహిక నమాజులను వదిలిపెట్టకండి, లేదంటే (నేను) మీ ఇండ్లను తగలపెడుతాను." ఇంకా ఇలా సెలవిచ్చారు:- "ఓ ప్రజలారా! సామూహిక నమాజులను వదిలిపెట్టకండి లేదంటే... అల్లాహ్ మీ హృదయాలపై ముద్ర వేస్తాడు. ఆ తర్వాత వారు ఏమార్చబడుతారు."

ఇప్పుడు నేను ఒక గొప్ప హదీసును తెల్పుతాను. ప్రవక్త ముహమ్మద్(స) ఇలా సెలవిచ్చారు;- "ఎవరి మనసు అయితే మస్జిద్ వైపు ఉంటుందో వారికి అల్లాహ్; ఆయన రక్షణ తప్ప మరొక రక్షణలేని రోజున, ఆయన రక్షణలో ఆశ్రయమిస్తాడు." మరొక హదీసులో ప్రవక్త(స) తన అనుచరులను ఇలా అగిడినారు;- "నేను, మీకు అల్లాహ్ తఅలా దేని ద్వారానైతే పాపాలను క్షమించి.. ఉన్నత స్థానాలను ప్రసాధిస్తాడో అది తెల్పనా? సహబా(అనుచరులు)(ర);-"ఓ అల్లాహ్ ప్రవక్త! ఖశ్చితంగా చేప్పండి" అన్నారు. ప్రవక్త (స);- "ఇష్టం లేకపోయినా బాగా వజూచేసుకోవడం, దూరం నుండి మస్జిద్‌కు రావడం మరియు ఒక నమాజ్ తర్వాత మరొక నమాజ్ కొరకు ఎదురుచూడడం" అని సెలవిచ్చారు.

అంతే కాదు మన ప్రియ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) దిన చర్యలో నమాజ్ ఒక భాగంగా ఉండేది. సుఃఖ, దుఃఖాల్లోనూ, ఆపద, భయానక పరిస్థితుల్లోనూ నమాజ్‌ను విడిచిపెట్టేవారు కాదు. యుద్ధాల్లోనూ, ప్రయాణాల్లోనూ మరియు అనారోగ్యంలోనూ నమాజ్‌ల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చేవారు. మహా ప్రవక్త (స):- "నాకు నమాజ్‌తోనే సంతృప్తి కల్గుతుందని" తెల్పినారు. సామూహిక నమాజ్‌లకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చేవారు. మక్కా విజయ సందర్భంలో మహా ప్రవక్త (స) మస్జిద్ హరమ్‌కు చాలా దూరంగా బసచేస్తున్నప్పటికీ, మస్జిద్‌కు వచ్చే నమాజ్ చేసేవారు. మహా ప్రవక్త (స) తహజ్జుద్ నమాజ్ అధికంగా చేసేవారు. అందులో పెద్ద, పెద్ద సూరాహ్‌లు పఠించేవారు.

ఈ విధంగా మన ప్రియ ప్రవక్త (స.అ.స) స్వయంగా నమాజ్‌లు స్థాపించి, తన అనుచర సమాజానికి నమాజ్ స్థాపన యొక్క ముఖ్యోద్దేశాన్ని తెల్పినారు. అయినప్పటికీ ఈ కాలంలో హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) భవిష్యవాణి ప్రకారం ముసల్మానుల్లో అల్లాహ్ తలా, నమాజ్‌లపై భక్తి, విశ్వాసాలు సన్నగిల్లి, నిజమైన దైవానికి దూరమవుతున్న సందర్భంలో అల్లాహ్ తాలా ప్రియ ప్రవక్త (స.అ.స) యొక్క సత్యప్రేమి, ఈ కాలపు ఇమామ్ హజ్రత్ మసిహ్ మౌఊద్ (అ.స)ను అవతరించజేశాడు. వారు(అ.స) అవతరించి ముసల్మానులకు నమాజ్ యొక్క ప్రాముఖ్యతను, విశిష్టతను వివరించి మళ్ళీ అల్లాహ్ తఅలాపై నిజమైన భయ, భక్తులను మరియు విశ్వాసాన్ని ఏర్పర్చి, నమాజ్ పట్ల శ్రద్ధను, ఆసక్తిని కల్పించారు.

**హజ్రత్ మసిహ్ మౌఊద్ (అ.స) మానవ జీవిత ముఖ్యోద్ధేశాన్ని వివరిస్తూ ఇలా ఉపదేశించారు:-**

"తనను ఆరాధించటమే మీ జన్మముఖ్యోద్దేశ్యమని అల్లాహ్ తలా తెల్పినాడు. కాని ఎవరైతే ఈ సహజ లక్ష్యాన్ని విడిచిపెట్టి జంతులవలె తిని త్రాగడం, నిద్రించడమే తమ జీవిత ఉద్ధ్యేశ్యమని భావిస్తారో, వారు అల్లాహ్ అనుగ్రహం నుండి దూరమవుతారు......ఒక హదీసులో ఇలా కలదు:- 'నమాజ్ ఆరాధనకు సారము.' కావున మనం ఆ సారాన్ని పొందినప్పుడే ఆరాధన లక్ష్యాన్ని పూర్తి చేయ్యగలుగుతాము."

(ఖుత్బా జుమఅ:-15-04-2016)

నమాజ్ ప్రాముఖ్యత మరియు విశిష్టతను గూర్చి ఈ కాలపు ఇమాం హజ్రత్ మసిహ్ మౌఊద్ (అ.స) ఇలా సెలవిచ్చారు:- "నమాజ్ అనగానేమి? నమాజ్ అనగా ఒక దుఆ. అది మానవున్ని సమస్త దుష్కార్యాల నుండి రక్షిస్తుంది. అల్లాహ్ నామము అత్యంత ఘనమైనది అల్లాహ్ తలా తన లక్షణాలన్నింటినీ దీనికే అనుసంధానించాడు.....నమాజ్ అజాన్‌తో ప్రారంభమవుతుంది. అజాన్ **'అల్లాహు అక్బర్'**తో ప్రారంభమై, **అల్లాహ్ (లాఇలాహ ఇల్లల్లాహ్)**అనగా! అల్లాహ్‌పైనే ముగించబడుతుంది. ఈ గౌరవం కేవలం ఇస్లాం నమాజ్‌లోనే కలదు.

ఇందులో ఆది, అంతము అల్లాహ్‌యో లక్ష్యము. ఇటువంటి నమాజ్ మరొక ధర్మంలోగానీ, మతములోగానీ లేదని నేను ఖచ్చితంగా చెప్పగలను.....నమాజ్‌తో ప్రాపంచికము, ఆధ్యాత్మికము రెండు సంస్కరించబడుతాయి. నమాజ్ స్థాపించే వ్యక్తి ప్రతీ దుష్కార్యము, అసభ్యకరమైన పనుల నుండి రక్షించబడుతాడు."

(తఫ్సీర్ హజ్రత్ మసిహ్ మౌఊద్ (అ.స), సం॥:2, భా॥ 3,పుట: 425)

మనిషి మనస్ఫూర్తిగా నమాజ్ చెయ్యాలని, ఇతర ఆలోచనలు మదిలోకి రానివ్వకూడదని తెల్పుతూ హజ్రత్ మసిహ్ మౌఊద్ (అ.స) ఇలా ఉపదేశించారు.:- "నోటితో **'ఇహ్‌దిన సిరాతల్ ముస్తఖీమ'** అని అంటూ మనస్సు మరో చోట ఉండి, ఆ పని మిగిలిపోయింది, ఈ పని అసంపూర్తిగా ఉంది, అని ఆలోచిస్తే అది ఏమి దుఆ?.......కావున మానవుడు అల్లాహ్ దివ్య గ్రంధాన్ని అనుసరిస్తూ, దానిపై అమలు చేయ్యనంత వరకు వాని నమాజులు సమయపు వృధా తప్ప మరొకటికాదు." (మల్ఫూజాత్- సం॥: 5, పుట: 399-400)

మరో చోట నమాజ్ వాస్తవికతను, దానిలోని ఆంతర్యాన్ని వివరిస్తూ హజ్రత్ మసిహ్ మౌఊద్ (అ.స) ఇలా తెల్పినారు:- "నమాజ్ అనగానేమి? పూర్తి, శ్రద్ధా భక్తులతో చేసే ఒక దుఆ, అందు వల్లనే దానిని **'సలాత్'** అన్నారు. ఎందుకంటే అది విరహము, కలత, బాధ మరియు వినయ, విధేయతలతో చెయ్యడం జరుగుతుంది. చెడు ఆలోచనలను దూరం చేసి, (అల్లాహ్) పవిత్ర ప్రేమానుగ్రహాన్ని పెంపొందించు కొనేందుకు కేవలం నోటి మాటలు మాత్రమే సరిపోవని **'సలాత్'** అనే పదము సూచిస్తున్నది... ..........నమాజ్ చాలా గొప్ప దుఆ కానీ ప్రజలు దీని ఘనతను గుర్తించరు. రుకూ, సజ్దాహ్ చెయ్యడమే దీని వాస్తవికత అని భావిస్తారు. కొన్ని పదాలను బట్టీపట్టి, వాటి అర్థం తెలిసినా, తెలియకపోయినా (పటిస్తారు). మరో చింతించవలసిన విషయం ఏమిటంటే, నమాజ్ వాస్తవికత తెలియక ముసల్మానులు నమాజ్ పట్ల శ్రద్ధ వహించలేకపోతున్నారు...........మనకు నమాజ్ వంటి వరము ఉండగా వేరే దురాచారపు అవసరం లేదని గుర్తుంచుకోండి. హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) గారు ఏదైనా ఆపదను గ్రహించినచో వెంటనే నమాజ్‌కు సిద్ధపడేవారు. పూర్వ ధర్మాత్ములు మరియు మా అనుభవమేమనగా "అల్లాహ్ వద్దకు తీసుకువెళ్ళు సాధనము నమాజ్‌కు మించి మరొకటిలేదు... ........మానవుడు ఖయామ్ చేస్తున్నప్పుడు ఒక గౌరవ పద్ధతిని అవలంభిస్తాడు. యజమాని వద్ద బానిస ఎల్లప్పుడు చేతులు కట్టుకొనే నిలబడుతాడు. రుకూ, ఖయామ్‌కు మించిన గౌరవ స్థానము. మరియు సజ్దాహ్ గౌరవ అంతిమ స్థానము. మానవుడు తనను తాను నాశనం చేసే స్థితిలో ఉన్నప్పుడే సజ్దాహ్ చేస్తాడు. నమాజ్‌ను మార్చడానికి ప్రయతించిన అజ్ఞాని, ప్రాపంచికుని పై విచారము. వీరు ఏ విధమైన ఖయామ్, రుకూ, సజ్దాహ్‌లను ఇష్టపడరు. ఇవే అత్యంత గొప్ప విషయాలు, మానవుడు వీటిలో నిమగ్నం కానంత వరకు నమాజ్ వాస్తవికతను గుర్తించలేడు. అల్లాహ్‌ను విశ్వసించని వ్యక్తి నమాజ్‌ను ఎలా విశ్వసించగలడు." (మల్ఫూజాత్- సం॥: 5, పుట: 93)

నమాజ్‌లు విధిగా క్రమం తప్పకుండా ఆచరించమని బోధిస్తూ హజ్రత్ మసిహ్ మౌఊద్ (అ.స) ఒక చోట ఇలా తెల్పినారు:- "విధిగా, క్రమం తప్పకుండా నమాజ్‌ను స్థాపించండి. కొందరు ఒక్క నమజ్ మాత్రమే చదువుతారు. వారు నమాజ్‌లు (మాఫ్)క్షమించబడవని గుర్తుంచుకోవాలి. ప్రవక్తలకు కూడ నమాజ్‌లు (మాఫ్) క్షమించబడలేదు. ఒక హదీసులో;-'హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) వద్దకు ఒక నవ ముస్లిం బృంధం వచ్చి మాకు తీరిక లేకుండా పనులుంన్నాయి. అందు వల్ల మాకు నమాజ్‌లు మాఫ్ చెయ్యవల్సిందిగా విజ్ఞప్తి చేశారు.' అందుకూ ప్రవక్త (స)ఆరాధన (నమాజ్) లేని ధర్మం, ధర్మమే కాదని సెలవిచ్చారు." అని ఉంది (ఖుత్బా జుమఅ:-15-04-2016)

తహజ్జుద్ నమాజ్‌ను పూర్తి భక్తి, శ్రద్ధలతో చదువమని ఉపదేశిస్తూ వారు (అ.స) ఇలా తెల్పినారు:- "ఈ జీవితమంతా ప్రపంచ సంపాధనలోనే గడిచిపోతే పరలోకానికి ఏం మిగులుతుంది?. తహజ్జుద్ నమాజ్‌ను పూర్తి భక్తి, శ్రద్ధలతో చదువండి. ఉద్యోగం (పనుల) వల్ల మధ్యస్థ నమాజ్ (జొహర్, అసర్)ల్లో ఆటంకం కల్గుతుంది. కానీ అల్లాహ్‌యో ఆహర (ఉపాధి) ప్రధాత అని గుర్తుంచుకోండి. కావున నమాజ్‌లను నిర్ణీత సమయాల్లోనే చదువాలి." (ఖుత్బా జుమఅ:-15-04-2016)

మరోచోట వారు (అ.స) ఇలా పేర్కొన్నారు:- "క్రమం తప్పకుండా ఐదు నమాజులు చేయనివారు నా జమాత్‌లోని వారు కాదు. "

(కిష్తి నూహ్: 23)

అల్లాహ్ తఅలా ప్రపంచంలోని ప్రతి వస్తువులోనూ ఒక మాధుర్యాన్ని ఏర్పాటుచేశాడు. అలాంటప్పుడు అల్లాహ్ తలా మానవుణ్ని కేవలం తన ఆరాధన కొరకే సృష్టించి అందులో ఒక మాధుర్యాన్ని, సంతృప్తిని ఏర్పాటు చెయ్యక పోవడం అసాధ్యము. కావున ప్రతి విశ్వాసి నమాజ్‌లోని ఆ నిజమైన మాధుర్యాన్ని, సంతృప్తిని పొందేందుకు కృషి చెయ్యాలి. మరియు మన నమాజుల్లో ఆ మాధుర్యం, రుచి ఎలా వస్తాయి?. అందుకు మార్గాలేమిటి?. వాటిని ఎలా పొందాలి?. అన్న విషయాల గురించి ఈ కాలపు ఇమామ్ హజ్రత్ మసిహ్ మౌఊద్ (అ.స) ఇలా తెల్పినారు:- "నమాజ్‌ను క్రమం తప్పకుండా విధిగా చదువాలి, నమాజ్ మధ్యలో కలిగే ఆటంకాలు, సందేహాలతో ఆందోళన చెందకండి. ప్రారంభంలో సందేహాలతోనూ, సంశయాలతోనూ ఖచ్చితంగా సంఘర్షణ జరుగుతుంది....అప్పుడు అత్యంత సహనము, స్థిరత్వంతో అల్లాహ్‌తో దుఆలు చేసినచో అందులోని మాధుర్యం, రుచులు లభిస్తాయి. అయితే ఇందుకు నిరంతర కృషి కావాలి." (ఖుత్బా జుమఅ:-15-04-2016)

నమాజ్ విశ్వాసికి మోక్షానికి మార్గమని తెల్పుతూ, హజ్రత్ మసిహ్ మౌఊద్ (అ.స) ఇలా ఉపదేశించారు:- "నమాజ్ చాలా అవసరము, విశ్వాసికిది మోక్ష మార్గము. అల్లాహ్‌ను అర్థించడానికి, క్షమాపణలు కోరుకోవడానికి మంచి సాధనము. ఈ దృష్టితో నమాజ్‌లు చెయ్యనివారి నమాజ్‌లు నిర్థకము. కనుక పూర్తి భక్తి, శ్రద్ధలతో మరియు మనస్ఫూర్తిగా నమాజ్ చేయ్యండి. మీరు నిల్చున్నప్పుడు మీ ముఖముపై వినయ, విధేయతలు వ్యక్తం కావాలి. మనస్ఫూర్తిగా సజ్దాహ్ (సాష్టాంగము) చెయ్యాలి. నమాజ్‌లో ఇహ, పరలోకాల ఉన్నతి కొరకు దుఆలు చెయ్యాలి." (అల్ హకమ్ -31-5-1902)

హజ్రత్ మసిహ్ మౌఊద్ (అ.స) నమాజుల్లో మధురానుభూతి, ఆనందపు అంశాన్ని వివరిస్తూ ఇలా తెల్పినారు:- "అల్లాహ్ తలా నమాజుల్లో ఏర్పాటు చేసిన మాధురానుభూతి, రుచి ప్రజలకు తెలియక పోవటం వల్ల వారు నమాజుల్లో అలసత్వాన్ని మరయు అనాసక్తిని ప్రదర్శిస్తున్నారు. అందుకు కారణం ఏమిటంటే వారు దానిని (రుచిని) ఎప్పుడూ అనుభవించలేదు.........(ఆ రుచిని పొందేందు కొరకు అల్లాహ్)తో తినే పండ్లలో, ఇతర వాటిలోని మాధుర్యాన్ని రుచి చూపినట్లే, నమాజ్‌లోని రుచిని కూడా చూపమని వేడుకోవాలి."

(ఖుత్బా జుమఅ:-15-04-2016)

( మిగితా భాగం రాబోవు సంచికలో)


**ప్రవచనములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

**"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహాము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 16 JAN 2020 Issue No. 3.

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

# నమాజ్ ప్రాముఖ్యత మరియు విశిష్టత

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

అల్లాహ్ తఅలా ఖుర్ఆన్ కరీమ్‌లో అనేక చోట్ల ముసల్మానులను, ముఖ్యంగా విశ్వాసులను నమాజులు స్థాపించాలని ఆజ్ఞాపించడం జరిగింది. ఒక చోట నమాజులను రక్షించుకొమ్మనే ఆజ్ఞ ఉంటే, మరో చోట నమాజుల్లో సమయపాలనను ఖచ్చితంగా పాటించాలని ఆజ్ఞపించడం జరిగింది. అల్లాహ్ తలా ఒక విశ్వాసికి పదే, పదే నమాజుల విశిష్టత గురించి ఉపదేశించాడు. మరియు మానవ జన్మ ముఖ్యోద్ధేశ్యమే తన ఆరాధన అని తెల్పుతూ, ఇలా సెలవిచ్చాడు:- **''వమా ఖలఖ్తుల్ జిన్న వల్ ఇన్‌సా ఇల్లా లియఅబుదూన్'' (జారియాత్: 57)**అనువాదం:- మానవులను మరియు జిన్నాతులను కేవలం నా ఆరాధన కొరకే సృష్టించాను.

అలాగే విశ్వాసులను నమాజ్‌లు స్థాపించమని తెల్పుతూ అల్లాహ్ తలా ఖుర్ఆన్ కరీమ్‌లో ఇలా ఆజ్ఞాపిస్తున్నాడు:- **''అల్లజీన యుమినూన బిల్‌గైబి వయుఖీమూనస్సలాత వమిమ్మా రజఖ్‌నాహుమ్ యున్ఫిఖూన్ (అల్ బఖ్రాహ్: 4)''** అనువాదం:- కంటికి కనబడని దానిని విశ్వసించి, నమాజును స్థాపించేవారు మరియు మేము ఇచ్చిన దానిలో నుండి మా మార్గంలో ఖర్చు చేస్తారు.

పై ఆయతుల్లో విశ్వాసి యొక్క ముఖ్య లక్షణం నమాజులను స్థాపించేవారని, తమ సృష్టికర్తైన అల్లాహ్‌ను నిత్యం స్మరించుకొని ఆరాధించేవారని, ఆయన శక్తిని విశ్వసించేవారని తెల్పడం జరిగింది. అల్లాహ్ తలా ఖుర్ఆన్ కరీంలో మరో చోట ఇలా తెల్పుతున్నాడు:-
**''వ అఖీముస్సలాత వలాతకూనూ మినల్ ముష్‌రికీన్ (రూమ్:32)''**

అనువాదం:- నమాజ్‌ను, దాని నిబంధనల ప్రకారం స్థాపించండి మరియు ఆయన(అల్లాహ్)కు సాటి (భాగస్వాములను) కల్పించే వారు కాకండి. మరో చోట ఇలా తెల్పుతున్నాడు:-
**''ఇన్నస్సలాత కానత్ అలల్‌ముఅమినీన కితాబన్ మౌఖూతన్ (అన్ నిసా: 104)''**

అనువాదం:-నిశ్చయంగా, నమాజ్ విశ్వాసులకు నియమిత సమయాల్లో పాటించడానికి విధిగావించబడింది.

అల్లాహ్ ఖుర్ఆన్ మజీద్‌లో నమాజ్ ప్రాముఖ్యత మరియు విశిష్టతల గురించి తెలిపిన ఆజ్ఞల సారాంశం ఈ విధంగా ఉన్నది;- అల్లాహ్ తలా నమాజ్ స్థాపిచేవారికి అద్భుతమైన శుభవార్తలను అందించినాడు, వారి కొరకు గొప్ప, గొప్ప బహుమానాల వాగ్దానం చేసినాడు. నమాజ్‌ల పట్ల శ్రద్ధ చూపనివారి పై అయిష్టతను, అసంతృప్తిని వ్యక్తంచేసినాడు. మరియు స్వచ్ఛమైన విశ్వాసులకు చిహ్నం నమాజ్. ఎందుకంటే...వాస్తవంగా, విశ్వాసులే నమాజ్‌ను స్థాపిస్తారు. నిర్ణీత సమయంలో చేసే అతిముఖ్యమైన ఆరాధన నమాజ్. అందువల్లనే అల్లాహ్ తలా నమాజ్‌ను రక్షించుకొమ్మని ఆజ్ఞాపిస్తూ ఇలా సెలవిచ్చాడు:-

**''వల్లజీన హుమ్ నలాతిహిమ్ యుహాఫిజూన్ (మొమినూన్:10)''**

అనువాదం:- తమ నమాజులను రక్షించుకొనేవారే అల్లాహ్ యొక్క సత్య దాసులు. మరో చోట నమాజ్ అశ్లీల మరియు అసభ్యకరమైన పనుల నుండి ఆపుతుందని తెల్పుతూ ఇలా సెలవిచ్చాడు:-

**''ఇన్నస్సలాత తన్‌హా అనిల్‌ఫహాషాఇ వల్‌మున్‌కర్ (అల్ అన్కబూత్:46)''**

అనువాదం:- నిశ్చయంగా నమాజ్ సిగ్గుమాలిన మరియు అసభ్యకర పనుల నుండి ఆపుతుంది. అంతేకాదు నమాజ్ ద్వారానే అల్లాహ్, ఆయన రసూల్ (ప్రవక్త)కు విధేయత చూపుతూ, ఆయన ఆజ్ఞలను పాలించే సౌభాగ్యము లభిస్తుంది. నమాజ్‌ను స్థాపించేవారి గురించి అల్లాహ్ తఅలా ఇలా తెల్పుతున్నాడు; వారికి ఎలాంటి భయముగానీ, దు:ఖముగానీ ఉండదు. సమాజ్‌ను స్థాపించేవారు అల్లాహ్ గృహన్ని నిలబెడుతున్న వారు గనుక, అల్లాహ్‌కు తప్ప ఎవరికీ భయపడరు. నమాజ్ మనిషిని బహుదైవారాధన (షిర్క్), అవిశ్వాపం (కుఫర్)నుండి రక్షించి, అల్లాహ్‌కు చేరువ చేసి, వాని వ్యక్తుత్వాన్ని మరియు అలవాట్లను సంస్కరిస్తుంది.

అల్లాహ్ సహాయ, సహకారాలను అర్ధించేందుకు, నమాజ్ అన్నింటికన్నా ఉత్తమమైన మార్గము. అల్లాహ్ తఅలా ప్రవక్త(స)తో ''మీరు, మీ కుటుంబ సభ్యులకు నమాజ్ చేయమని ఆజ్ఞాపించండి. మరియు మీరు స్వయంగా కూడ నమాజ్‌లు స్థాపించండి''. అని ఆజ్ఞాపించినాడు. నమాజ్‌లో స్థిరత్వాన్ని ప్రదర్శించు వారే, దయామయుడైన అల్లాహ్ దాసులు. ప్రపంచ వ్యాపారంగానీ, ఆట, పాటలుగానీ వారి నమాజుల్లో ఆటంకాన్ని కలిగించలేవు. నమాజుల్లో సోమరితనం, ప్రదర్శనాబుద్ధి కపటవిశ్వాసి లక్షణమని అల్లాహ్ సూచించాడు. నమాజుల పట్ల అశ్రద్ధ వహించేవారికి నాశనం తప్పదని తెల్పినాడు. సూరహ్ ముద్దస్సిర్‌లో ఇలా కలదు;- స్వర్గవాసులు నరకవాసులతో, 'మీరు నరకానికి రావడానికి ముఖ్యకారణం ఏమిటి'? అని అడుడిగినప్పుడు; వారంటారు; **''లమ్‌నకు మినల్ మునల్లీన''** అనగా! మేము నమాజులు స్థాపించేవారము కాదు. ఇస్లాం యొక్క అయిదు మూల స్థంభాల్లో నమాజ్ రెండవ మూల స్థంభము. ''నమాజ్‌ను వదలడం మనిషిని బహుదైవారాధన (షిర్క్), అవిశ్వాసం(కూఫ్ర్)కు దగ్గర చేస్తుందని'' ప్రవక్త(స) తెల్పినారు. ఇంకా ఇలా తెల్పినారు; ''మానవులతో ప్రళయదినం నాడు అన్నింటి కంటే ముందు నమాజ్‌ల లెక్కచూడ బడుతుంది. ఈ లెక్క బాగున్నవాడే సాఫల్యం పొంది, మోక్షాన్ని పొందుతాడు. ఒకవేళ వీటిలెక్క సరిగ్గాలేకపోతే, అసఫలుడై నష్టపోతాడు''.

నమాజ్ ప్రాముఖ్యతను వివరిస్తూ మన ప్రియ ప్రవక్త, ప్రవక్తల నాయకుడు హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) ఇలా సెలవిచ్చారు:- ''హజ్రత్ అబూహురైరహ్ (రజియ) ఉల్లేఖనం ప్రకారం; మహా ప్రవక్త (స) ఒక సారి 'మీలో ఎవరి గడప ముందైనా ఒక పరిశుభ్రమైన కాలువ ప్రవహిస్తూ ఉండి, అతడు అందులో ప్రతి రోజు ఐదు సార్లు స్నానం చేస్తూ ఉంటే, అతని దేహంపై ఏమైనా మలినం ఉంటుందా చెప్పండి?' అని, తన అనుచరులను ప్రశ్నించారు. దానికి వారు 'ఏ మలినం ఉండదని' సమాధానం ఇచ్చారు. అప్పుడు మహా ప్రవక్త (స) ''ఐదు వేళల నమాజ్ కూడ అంతే. ఈ నమాజ్‌ల ద్వారా అల్లాహ్ మీ పాపాలను క్షమిస్తాడు.'' అని సెలవిచ్చారు. (బుఖారీ షరీఫ్)

మీ పిల్లలకు కూడా నమాజ్ స్థాపనను అలవాటు చేయమని ఉపదేశిస్తూ, ప్రవక్త (స) ఒక చోట ఇలా తెల్పినారు:- ''మీ పిల్లలు ఏడు సంవత్సరాల వారైనప్పుడు వారికి నమాజ్ స్థాపించమని తెల్పండి, వారు పది సంవత్సరాల వారైన తర్వాత నమాజ్ చేయకపోతే సున్నితంగా దండించండి'' (14వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz